జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 12 సంచిక 119 విశాఖపట్నం | బుధవారం 13 జనవరి 2021 | 8 పేజీలు | వెల : 5.00

# వైద్యనిపుణులతో చర్చించి నిర్ణయిస్తాం: సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ, జనవరి 12 (ప్రజాపాలన) :** కోర్టులను పూర్తిస్థాయిలో తెరవాలన్న అంశంపై వైద్యనిపుణులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని సుప్రీంకోర్టు మంగళవారం వెల్లడించింది. ఏడాది కాలంగా న్యాయస్థానాల్లో జరగాల్సిన వాదనలు, విచారణలు అన్నీ వీడియో కాన్ఫరెన్సుల్లోనే జరుగుతున్నాయి. ఈ విధంగా వాదనలు వినిపించడంలో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయన్న పిటిషన్‌పై సుప్రీంకోర్టు విచారణ జరిపింది. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్ఏ బోబ్డే నేతృత్వంలోని ధర్మాసనం దీనిపై వైద్యని పుణుల సలహా కీలకమని వ్యాఖ్యానించింది. కరోనా సంక్షోభంలోనూ కోర్టులు ప్రజలకు అందుబాటులోనే ఉన్నాయని సొలిసిటర్ జనరల్ తుషార్‌మెహతా అన్నారు. కొన్ని ప్రాంతాల్లో కోర్టులను తెరచినా కరోనా కారణంగా న్యాయవాదులు హాజరు కావట్లేదని ధర్మాసనం తెలిపింది. సంక్షోభ సమయాల్లో న్యాయవాదులకు అండగా ఉండాలన్న అంశంపై ఉన్నత న్యాయస్థానం స్పందించింది. ఈ మేరకు సొలిసిటర్ జనరల్ న్యాయవాదులతో సమావేశం నిర్వహించి ఈ విషయంపై సమీక్షించాలని ఆదేశించారు. న్యాయవాదుల బార్ అసోసియేషన్లు కరోనా సమయంలో న్యాయవాదులకు అండగా నిలిచాయని తుషార్ మెహతా న్యాయస్థానానికి తెలిపారు. ప్రభుత్వం న్యాయవాదులకు వడ్డీ లేని రుణాలు అందించేలా చూడాలని న్యాయవాదుల ప్రతినిధి ధర్మాసనాన్ని కోరారు. ఈ అంశంపై రెండు వారాల తర్వాత విచారణ చేస్తామని తెలిపింది.



బైడెన్ ప్రమాణస్వీకారం..

# ఎమర్జెన్సీ విధించిన ట్రంప్

### ఎఫ్‌బీఐ హెచ్చరికల నేపథ్యంలో కీలక నిర్ణయం

**వాషింగ్టన్ :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. వాషింగ్టన్‌లో రెండు వారాల పాటు ఎమర్జెన్సీ విధించారు. వారం రోజుల క్రితం అమెరికా అధ్యక్ష ఎన్నికల ఫలితాలకు వ్యతిరేకంగా ట్రంప్ మద్దతుదారుల క్యాపిటల్ హిల్ బిల్డింగ్ మీద దాడి చేయడమే కాక ప్రభుత్వ ఆస్తులను నాశనం చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో నూతన అధ్యక్షుడు జో బైడెన్ ప్రమాణ స్వీకారం సమయంలో ఉద్రిక్తతలు తలెత్తకుండా.. ముందు జాగ్రత్తగా చర్యగా ట్రంప్ వాషింగ్టన్‌లో ఎమర్జెన్సీ విధించారని వైట్‌హౌస్ ప్రెస్ ఆఫీస్ సోమవారం వెల్లడించింది. 'ఈ రోజు డొనాల్డ్ ట్రంప్ కీలక నిర్ణయం తీసుకున్నారు. 59వ అధ్యక్షుడి ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాన్ని దృష్టిలో ఉంచుకుని జనవరి



11 నుంచి 24 వరకు ఎమర్జెన్సీ ప్రకటించారు. గత వారం ట్రంప్ మద్దతుదారలు క్యాపిట్‌ల హిల్‌పై దాడి చేయడం వల్ల ఉద్రిక్త పరిస్థితులు తలెత్తిన నేపథ్యంలో ఫెడరల్ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది' అని ప్రకటనలో ఉంది. ఈ నిర్ణయం వెలువడిన తర్వాత వాషింగ్టన్‌లో అత్యవసర పరిస్థితుల వల్ల స్థానిక జనాభాకు కలిగే కష్టాలను, బాధలను తగ్గించడం.. విపత్తు సహాయక చర్యలను సమన్వయం చేయడం.. స్టాఫోర్డ్ చట్టం టైటిల్ 5 కింద అధికారం పొందిన అవసరమైన అత్యవసర చర్యలకు తగిన సహాయం అందించడం.. ప్రాణాలను కాపాడటం, ఆస్తిని రక్షించడం, ప్రజారోగ్యం,

మిగతా 2లో..

వివేకానందుని స్ఫూర్తితోనే

# నూతన విద్యావిధానం

### ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ



**న్యూఢిల్లీ, జనవరి 12 (ప్రజాపాలన) :** స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకునే భాజపా నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం నూతన విద్యావిధానాన్ని తీసుకువచ్చిందని ప్రధాని నరేంద్రమోదీ వెల్లడించారు. పార్లమెంటు సెంట్రల్ హాల్‌లో మంగళవారం నిర్వహించిన జాతీయయూత్ పార్లమెంట్ వేడుకల్లో ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. దేశంలోని యువతకు మంచి అవకాశాలు కల్పించే వ్యవస్థను నిర్మించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని మోదీ తెలిపారు.'స్వామి వివేకానంద ఎల్లప్పుడూ మానసిక, శారీరక దృఢత్వం మీద దృష్టి కేంద్రీకరించేవారు. ప్రతి ఒక్కరూ ఉక్కు కండరాలు కలిగి ఉండాలని ఆయన చెప్పారు. కేంద్ర ప్రభుత్వం తలపెట్టిన ఫిట్ ఇండియా ఉద్యమం, నూతన విద్యా విధానం ఆయనను ఆదర్శంగా తీసుకుని తెచ్చినవే. నూతన విద్యావిధానం ద్వారా విద్యార్థులు వ్యక్తిగతంగా అభివృద్ధి చెందేందుకు దోహదపడుతుంది. ఒక తెలివైన విద్యార్థిని ప్రోత్సహిస్తే అతడు భవిష్యత్తులో మంచి కంపెనీ నిర్మించగలడు. ఒక మంచి కంపెనీ మంచి వ్యవస్థను సృష్టించగలిగితే.. మంచి వ్యవస్థ ఎంతో మంది తెలివైన విద్యార్థుల్ని సృష్టించగలవు. ఆ మార్గంలో కృషి చేస్తే దేశం మొత్తం తెలివైన సమాజంగా రూపుదిద్దుకుంటుంది' అని మోదీ తెలిపారు. పార్లమెంటు సెంట్రల్ హాల్‌లో జాతీయ యూత్ పార్లమెంట్ వేడుకలు నిర్వహించుకుంటున్న ఈ రోజు ఎంతో ప్రాముఖ్యమైందని మోదీ పేర్కొన్నారు. స్వామి వివేకానంద జయంతి జనవరి 12ను, జాతీయ యువజన దినోత్సవంగా జరుపుకొనే విషయం తెలిసిందే. ఈ క్రమంలో ప్రధాని మోదీ మంగళవారం ఉదయం ట్విటర్ వేదికగా స్వామి వివేకానందకు నివాళులు అర్పించారు. యువత సాధికారతకు ఆయన బోధించిన సిద్ధాంతాలు ఎంతో దోహదం చేస్తాయన్నారు. ఈ సందర్భంగా మోదీ 'నమో' యాప్ ద్వారా వివేకానందుడి ఆలోచనలు, సిద్ధాంతాలను పంచుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు.



## తెలుగు ప్రజలకు సీఎం జగన్ సంక్రాంతి శుభాకాంక్షలు

**అమరావతి, జనవరి 12 (ప్రజాపాలన) :** తెలుగు ప్రజలకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. భోగి మంటలు, రంగవల్లులు, హరిదాసుల కీర్తనలు, గంగిరెద్దుల ఆటలు.. గాలిపటాల సందళ్లు, పైరుపచ్చల కళకళలు గ్రామాల్లో సంక్రాంతి శోభను తీసుకువచ్చాయన్నారు. మన సంస్కృతి సంప్రదాయా లకు, సొంత గ్రామాల మీద మమకారానికి, రైతాంగానికి మనమంతా ఇచ్చే గౌరవానికి, మన ప్రత్యేకమైన కళలకు ఈ సంక్రాంతి పండగ ప్రతీక అని పేర్కొన్నారు. రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందన్న మాట కు కట్టుబడి దేశచరిత్రలో ఏ రాష్ట్రంలోనూ కనీవినీ ఎరుగని విధంగా గత 19 నెలలుగా మన రైతన్న సంక్షేమానికి, మన గ్రామాల అభివృద్ధికి చర్య లు తీసుకున్నామని సీఎం తెలిపారు.

మిగతా 2లో..

## ఏపీ ఈసీ కార్యదర్శి వాణీమోహన్ తొలగింపు

**అమరావతి, జనవరి 12 (ప్రజాపాలన) :** ఎన్నికల సంఘం కార్యకలాపాలకు పథకం ప్రకారం విఘాతం కలిగించి పంచాయతీ ఎన్నికలను అడ్డుకోవడానికి ప్రయత్నించారన్న అభియోగాలపై రాష్ట్ర ఎన్నికల సంఘం సంయుక్త సంచాలకుడు (జేడీ) జీవీ సాయిప్రసాద్‌ను విధుల నుంచి తొలగించిన మరుసటి రోజే ఎస్ఈసీ మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఏపీ ఎన్నికల కమిషన్ కార్యదర్శి వాణీ మోహన్‌ను కూడా ఎస్ఈసీ నిమ్మగడ్డ రమేశ్ కుమార్ తొలగించారు. ఈ మేరకు కమిషన్ కార్యాలయంలో వాణీమోహన్ సేవలు అవసరం లేదంటూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదిత్యనాథ్ దాస్‌కు లేఖ రాశారు. కమిషనర్ కార్యాలయం నుంచి వాణీమోహన్‌ను రిలీవ్ చేశారు. పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో వాణీమోహన్‌తోపాటు కార్యాలయంలో పని చేస్తున్న ఇతర ఉద్యోగులు కూడా ఈ నెల 9 నుంచి

మిగతా 2లో..

# వైసీపీ ఓటమే లక్ష్యం కావాలి

### టీడీపీ అధినేత చంద్రబాబు

**అమరావతి, జనవరి 12 (ప్రజాపాలన) :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రైతు వ్యతిరేకిగా మారారని తెదేపా అధినేత చంద్రబాబు ఆరోపించారు. రాజధాని అమరావతికి భూములిచ్చిన రైతులు, రైతుకూలీలకు సీఎం నమ్మకద్రోహం చేశారని మండిపడ్డారు. తెదేపా ప్రాంతీయ, పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లు, సమన్వయకర్తలతో చంద్రబాబు దృశ్యమాధ్యమ సమీక్ష నిర్వహించారు. వైకాపా ప్రభుత్వ రైతాంగ వ్యతిరేక విధానాల వల్ల ఏడాదిన్నర కాలంలో 1,779 మంది అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆరోపించారు. వైకాపా పాలనలో రైతులు, వ్యవసాయ కూలీల ఆత్మహత్యలు 55 శాతం పెరిగాయన్నారు. 400 రోజులుగా అమరావతి రైతులు, రైతుకూలీలు ఆందోళన చేస్తున్నప్పటికీ పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని.. 30వేల రైతు కుటుంబాలను రోడ్డుకీడ్చారని



దుయ్యబట్టారు. తెదేపా హయాంలో తీసుకొచ్చిన రైతు సంక్షేమ పథకాలను రద్దు చేసి సంక్షేమాన్ని కాలరాశారని విమర్శించారు. పన్నుల రూపంలో ప్రజలపై రూ. 70వేల కోట్ల మేర భారం మోపారని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక ఎన్నికలకు వైకాపా అడుగడు గునా అడ్డంకులు సృష్టిస్తూ గ్రామ స్వరాజ్యానికి విఘాతం కలిగించేలా వ్యవహరిస్తోందని చంద్రబాబు మండిపడ్డారు. తిరుపతి పార్లమెంటు ఉప ఎన్నిక, స్థానిక సంస్థల ఎన్నికల్లో వైకాపా ఓటమే అందరి లక్ష్యం కావాలని నేతలకు చంద్రబా బు దిశానిర్దేశం చేశారు. వైకాపా బాధిత ప్రజానీకానికి అండగాఉం డాలని శ్రేణులకు పిలుపునిచ్చారు. వైకాపా ప్రభుత్వం తీసుకొచ్చిన రైతు వ్యతిరేక జీవోలను భోగి మంటల్లో వేసి తగలబెట్టాలన్నారు. జనవరి 18న ఎన్టీఆర్ వర్ధంతిని అన్ని గ్రామాల్లో ఘనంగా జరపాలని నేతలకు సూచించారు.



## ఎమర్జెన్సీ విధించిన ట్రంప్

(మొదటిపేజీ తరువాయి)

భద్రత, విపత్తు ముప్పును తగ్గించడం, నివారించడం వంటి బాధ్యతలన్నీ ఫెడరల్ ఎమర్జెన్సీ మేనేజ్‌మెంట్ ఏజెన్సీ, హోంల్యాండ్ సెక్యూరిటీ విభాగం పర్యవేక్షిస్తుంది. ఇక ఈ అత్యవసర సహాయ చర్యలకు అవసరమైన నిధులను ఫెడరల్ ప్రభుత్వమే 100 శాతం అందిస్తుంది. జో బైడెన్ ప్రమాణ స్వీకార కార్యక్రమం సందర్భంగా ట్రంప్ మద్దతుదారులు ఈ వీకెండ్, జనవరి 20న మొత్తం 50 రాష్ట్రాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని భావిస్తోన్నట్లు ఎఫ్‌బీఐ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో ఈ నిర్ణయం వెలువడింది. ఈ మేరకు పెంటగాన్ వాషింగ్టన్ సిటీలో మరోసారి దాడులు జరగకుండా చూడాలనే ఉద్దేశంతో క్యాపిటల్ సిటీలో 15 వేల మంది జాతీయ భద్రతా దళాలను మోహరించింది.

## ట్రంప్‌కు మరో షాకిచ్చిన ట్విట్టర్

డొనాల్డ్ ట్రంప్ విషయంలో ట్విట్టర్ మరో సంచలన నిర్ణయం తీసుకుంది. ట్రంప్‌నకు అనుకూలంగా ఉన్నా 70 వేల ఖాతాలు నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. ఇప్పటికే ట్రంప్ అధికారిక ఖాతాను శాశ్వతంగా నిషేధించిన ట్విట్టర్.. తాజాగా ఆయన మద్దతుదారుల అకౌంట్‌లను కూడా నిలిపివేసింది. ఇక ట్రంప్ అనుకూల పోస్టులపై ఫేస్‌బుక్ చర్యలు తీసుకుంది. ఎఫ్‌బీలో 'ఆమోదాన్ని ఆపండి' అనే పోస్టుపై ట్రంప్ మద్దతుదారలు పోస్టులు పెడుతున్నారు. దాంతో ఎఫ్‌బీ 'ఆమోదాన్ని ఆపండి' అనే పదం ఉన్న అన్ని పోస్టులను తొలగించింది.

## ఏపీ ఈసీ కార్యదర్శి వాణీమోహన్ తొలగింపు

(మొదటిపేజీ తరువాయి)

సెలవులు పెట్టకుండా అందుబాటులో ఉండాలని ఎస్ఈసీ కోరారు. అయినప్పటికీ కమిషనర్ కార్యాలయంలో జాయింట్ డైరెక్టర్‌గా పని చేస్తున్న సాయి ప్రసాద్ 30 రోజులపాటు సెలవుపై వెళ్తున్నట్లు లేఖ పంపడంతోపాటు ఇతర ఉద్యోగులు కూడా సెలవుపై వెళ్లేలా ఆయన ప్రభావితం చేస్తున్నారని ఆరోపణలు రావడంతో ఈ అంశాన్ని ఎస్ఈసీ తీవ్రంగా పరిగణించింది. సాయిప్రసాద్‌ను ఆర్టికల్ 243కే రెడ్ విత్ 324 ప్రకారం అధికారాలు ఉపయోగించి కమిషన్ నుంచి తొలగిస్తున్నట్లు కమిషనర్ రమేశ్ కుమార్ వెల్లడించారు. ఇతర ప్రభుత్వ సర్వీసుల్లో విధులు నిర్వహించడానికి ఆయన ప్రత్యక్షంగా, పరోక్షంగా వీల్లేదని స్పష్టం చేశారు. కాగా, తాజాగా వాణీమోహన్‌ను కూడా రిలీవ్ చేస్తూ ఎస్ఈసీ నిర్ణయం తీసుకోవడం గమనార్హం.

## తెలుగు ప్రజలకు సీఎం జగన్ సంక్రాంతి శుభాకాంక్షలు

(మొదటిపేజీ తరువాయి)

ఇక మీదట ఇదే విధానం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబం భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను సంతోషంగా జరుపుకోవాలని సీఎం జగన్ ఆకాక్షించారు. ఈ మేరకు సీఎం కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది.

## ఎస్ఈసీ పిటిషన్‌పై విచారణ వాయిదా

**అమరావతి, జనవరి 12 (ప్రజాపాలన) :** ఏపీలో పంచాయతీ ఎన్నికల షెడ్యూల్‌ను నిలిపివేస్తూ హైకోర్టు సింగిల్ జడ్జి ఇచ్చిన ఇచ్చిన తీర్పుపై రాష్ట్ర ఎన్నికల సంఘం అప్పీలు కోసం డివిజన్ బెంచ్‌కు వెళ్లిన విషయం తెలిసిందే. దీనిపై తాజాగా విచారణ చేపట్టిన డివిజన్ బెంచ్.. విచారణను ఈనెల 18కి వాయిదా వేసింది. రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల నిర్వహణకు ఈ నెల 8న షెడ్యూల్‌ను విడుదల చేసింది. అయితే ప్రజారోగ్యం దృష్ట్యా ఎన్నికలను నిర్వహించలేమని, ఈ ప్రక్రియను నిలిపివేయాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టును ఆశ్రయించింది. దీనిపై సోమవారం హైకోర్టు విచారణ చేపట్టింది. ప్రభుత్వం తరఫున ఏజీ, ఎస్ఈసీ తరఫున న్యాయవాది అశ్వనీకుమార్ రెండు గంటలపాటు వాదనలు వినిపించారు. ఏకకాలంలో, ఎన్నికలు, కరోనా వ్యాక్సిన్ కష్టమవుతుందని ఏజీ కోర్టుకు వివరించారు. ఇరువైపులా వాదనలు విన్న ధర్మాసనం ఎన్నికల షెడ్యూల్‌ను నిలిపివేసింది. ఎన్నికల షెడ్యూల్‌పై ఎస్ఈసీ నిర్ణయం సహేతుకంగా లేదని హైకోర్టు అభిప్రాయపడింది. ప్రభుత్వ అభిప్రాయాన్ని ఎస్ఈసీ పరిగణనలోకి తీసుకోలేదని వ్యాఖ్యానించింది. ఎస్ఈసీ నిర్ణయం ఆర్టికల్స్ 14, 21ని ఉల్లంఘించినట్లు ఉందని తెలిపింది.

## మోటుపల్లిలో ఆలయ చరిత్రపై పరిశోధన



**వేటపాలెం, ప్రజాపాలన:** చోళులు, కాకతీయులు, రెడ్డి రాజులు, విజయనగర చక్రవర్తులు, కుతుబ్షాహీల కాలంలో అంతర్జాతీయ రేవు పట్టణంగా పేరుగాంచిన మోటుపల్లి రామాలయానికి మంచి రోజులు వస్తున్నాయి. ఈ సందర్భంగా మోటుపల్లి పరిరక్షణ సమితి కార్యదర్శి రొండా దశరథ రామి రెడ్డి మాట్లాడుతూ అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడానికి కావలసిన సూచనలు, అంచనాల తయారీకి ప్రముఖ పురావస్తు పరిశోధకులు స్థపతి కల్చరల్ సెంటర్ ఆఫ్ విజయవాడ సిఈఓ డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి మంగళవారం మోటుపల్లి రామాలయాన్ని సందర్శించి కొలతలు తీసుకున్నారన్నారు. ఇటీవల తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ వై వి సుబ్బారెడ్డిని కలసి ఆలయ అభివృద్ధికి విన్నపము చేయగా , ఆయన సానుకూలంగా స్పందించి పునరుద్ధరణకు సహకారం పూర్తి స్థాయిలో అందిస్తమన్నరన్నారు. సుమారు వెయ్యేళ్ళ చరిత్ర గల ఈ రామాలయం శిధిలావస్థలో ఉండగా మోటుపల్లి పరిరక్షణ సమితి పునరుద్ధరణకు పూనుకుందన్నారు. ఉప్పెనల తాకిడికి, పోషకులు లేక వైభవోపేతంగా వెలుగొందిన మోటుపల్లి రామాలయం ఇసుక తిప్పల్లో కూరుకుపోయి ముఖమండపం, కళ్యాణమండపాలు శిధిలమై అనవాళ్లు కోల్పోతున్న నేపథ్యంలో పురావస్తు పరిశోధక సభ్యులతో కలిసి ప్రముఖ చరిత్రకారులు విద్వాన్ జ్యోతి చంద్రమౌళి ఆలయ చరిత్ర పై పరిశోధన చేశారని పునరుద్ధరణకు తగు సూచనలు ఇచ్చారన్నారు.

# వైద్యరంగానికి ప్రత్యేక నిధి ఏర్పాటు!

**న్యూఢిల్లీ, జనవరి 12 (ప్రజాపాలన) :** ప్రపంచం మొత్తాన్ని వణికిస్తోన్న కరోనా మహమ్మారి..వైద్య రంగంలోని లోటుపాట్లను ఎత్తిచూపింది. ఈ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని రానున్న వార్షిక బడ్జెట్‌లో భారత ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. వైద్య రంగా నికి విడిగా నిధిని ఏర్పాటు చేసే యోచనలో ఉన్నట్లు సంబంధిత వర్గాల సమాచారం. దానిని ప్రధాన మంత్రి స్వాస్థ్ సంవర్ధన్ నిధి పేరుతో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపాయి. వైద్యరంగంలో ఎదురయ్యే విపత్తులను ఎదుర్కొని, నిలబడేందుకు బడ్జెట్ కేటాయింపులకు కేంద్ర ఆరోగ్యమంత్రిత్వ శాఖ ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు సంబంధిత అధికారులు వెల్లడించారు. ఫిబ్రవరి ఒకటిన ప్రవేశపెట్టే బడ్జెట్‌లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ దానిపై ప్రకటన చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ప్రధానమంత్రి స్వాస్థ్ సంవర్ధన్ నిధి కింద ఇచ్చే నిధిని ఆర్థిక సంవత్సరంలో పూర్తిగా వాడకున్నా తిరిగి అలాగే కొనసాగించేలా రూపొందించినట్లు సమాచారం. ఆరోగ్య మంత్రిత్వ శాఖ ప్రతిపాదన ప్రకారం..ఆదాయ పన్ను, కార్పొరేట్ పన్నుపై విధించే విద్య, ఆరోగ్య సెస్ వసూళ్లలో 25శాతాన్ని దీనికి కేటాయించనున్నారు. ఈ నిధులను ఆయుష్మాన్ భారత్, ఆరోగ్య, సంరక్షణ కేంద్రాలు, ప్రధాన మంత్రి స్వాస్థ్ సురక్షా యో జన పథకాలకు వినియోగించను న్నారు. ఆరోగ్య సంరక్షణ కోసం అదనపు నిధుల లభ్యతకు ఈ నిధి ప్రయోజనకరంగా ఉంటుందని అభిప్రాయం. కాగా, ప్రస్తుతం జీడీపీలో 1.4 శాతంగా ఉన్న వైద్య రంగ వ్యయాన్ని 2024 నాటికి 4శాతానికి పెంచే దిశగా కేంద్ర ప్రభుత్వం విధించుకున్న లక్ష్యానికి ఇది దోహదం చేయనుంది.

## నాలుగు నెలల్లో విశాఖకు రాజధాని

**అమరావతి, జనవరి 12 (ప్రజాపాలన) :** రాష్ట్ర ఎన్నికల కమిషన్ (ఎస్ఈసీ) ప్రకటించిన ఎన్నికల నోటిఫికేషన్ వెనక దురుద్దేశాలు ఉన్నాయి కాబట్టే హైకోర్టు తగిన తీర్పునిచ్చిందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఆలయాలపై దాడులు ఆగిన వెంటనే ఎన్నికల వ్యవహారం తెరపైకి రావడం అనుమానాలకు తావిస్తుందన్నారు. ఎన్నికల సంఘం కార్యకలాపాలకు పథకం ప్రకారం విఘాతం కలిగించారన్న అభియోగాలపై రాష్ట్ర ఎన్నికల సంఘం సంయుక్త సంచాలకుడు(జేడీ) జీవీ సాయిప్రసాద్‌ను, తాజాగా ఏపీ ఎన్నికల కమిషన్ కార్యదర్శి వాణీ మోహన్‌ను ఎస్ఈసీ నిమ్మగడ్డ రమేశ్‌కుమార్ తొలగించిన విషయం తెలిసిందే. దీనిపై సజ్జల స్పందిస్తూ.. అధికారుల తొలగింపు ఉద్యోగులను బెదిరించేలా ఉందని వ్యాఖ్యానించారు. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఒక ఫ్యాక్షనిస్టులా వ్యవహరిస్తున్నారని సజ్జల మండిపడ్డారు. అనంతరం రాజధాని తరలింపుపై స్పందిస్తూ.. నాలుగు నెలల్లో విశాఖకు రాజధాని తరలింపు ప్రక్రియ మొదలు కానుందని చెప్పారు. అప్పటికల్లా కోర్టుల్లో అనుకూలంగా తీర్పు వస్తుందని భావిస్తున్నట్లు తెలిపారు.

## రాష్ట్రంలో బర్డ్ ఫ్లూ లేదు

**– మంత్రి అప్పలరాజు**

**అమరావతి, జనవరి 12 (ప్రజాపాలన) :** బర్డ్ ఫ్లూతో రాష్ట్రంలో ఏ ఒక్క కోడి చనిపోలేదని, ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రాష్ట్ర మత్స్యశాఖ మంత్రి అప్పలరాజు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తొమ్మిది రాష్ట్రాల్లో బర్డ్ ఫ్లూ కేసులు నమోదవుతుండడంతో రాష్ట్ర పశుసంవర్ధకశాఖ అప్రమత్తంగా ఉన్నట్లు తెలిపారు. ఈవ్యాధి పట్ల ప్రజల్లో నెలకొన్న సందేహాలను, భయాందోళనలను తొలగించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో 829 ర్యాపిడ్ రెస్పాన్స్ టీంలతో పాటు జిల్లాకో టాస్క్ ఫోర్స్ కమిటీ, కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## రెడ్ల సమస్యలను పరిష్కరించాలి

**నరసరావుపేట ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డికి రెడ్డి సంఘం మహిళ విభాగ ఉపాధ్యక్షులు భవనం సరోజరెడ్డి వినతి**



**నరసరావుపేట. ప్రజపాలన :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గ్రేటర్ రాయలసీమ రెడ్లు 12 శాతం పైగా ఉన్నారు వీరిలో 80 శాతం పేదరికంలో మగ్గుతున్నారు స్వతంత్రీయం వచ్చినప్పటి నుంచి ప్రభుత్వాలు మారినా భవిష్యత్తు అంధకారం అవుతుంది ఇప్పటి ప్రభుత్వం మానవత్వంతో ఆలోచించి న్యాయం చేయాలని ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం మహిళ విభాగం ఉపాధ్యక్షులు భవనం సరోజ రెడ్డి నరసరావుపేట ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కి వినతి పత్రం ద్వారా సమస్యలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో 12 శాతం పైగా ఉన్న రెడ్లు గ్రేటర్ రాయల సీమ కాపులను కలుపుకుని ఆర్థిక స్థితిగతులపై రాష్ట్ర ప్రభుత్వం అధ్యయనం చేయాలని వైసీపీ మేనిఫెస్టో ఇచ్చిన హామీ మేరకు చట్టబద్ధత కూడిన రెడ్డి కార్పొరేషన్ చేసి 200 కోట్ల నిధులు మంజూరు చేయాలని విద్యా ఉద్యోగాలలో రిజర్వేషన్లు అమలు చేయాలి వైఎస్ఆర్ పెళ్లి కానుక మరియు అన్ని సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని రెడ్డి యువ పారిశ్రామిక వ్యాపార వేత్త లకు రాయితీ కల్పించాలని రెడ్డి యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు సబ్సిడీ రుణాలు ఇవ్వాలని 10 ఎకరాలు భూమి ఉండి గతంలో ఐటి రిటర్న్ కట్టిన వారికి రేషన్ కార్డ్ తొలగించారు దీని వల్లన ఎక్కువ మంది రెడ్లు ప్రభుత్వ పథకాలకు దూరం అవుతున్నారు కావున భూమి ఐటీ రిటర్న్ సంబంధం లేకుండా 5 లక్షల ఆదాయం లేని ప్రతి ఒక్కరికి రేషన్ కార్డ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో నరసరావుపేట రెడ్డి సంగం మహిళ ప్రతినిధి పునూరి కృష్ణ కుమారి రెడ్డి, కాకుమాను హనిమి రెడ్డి ,ద్రోణాదుల శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## బీజేపీ ఆధ్వర్యంలో వివేకానంద జయంతి



**నరసరావుపేట. ప్రజాపాలన :** నవయుగస్ఫూర్తి ప్రధాత స్వామి వివేకానంద 158 వ జయంతి మరియు జాతీయ యువజన దినోత్సవం మంగళవారం మల్లమ్మసెంటర్లోని భారతీయ జనతాపార్టీ పట్టణ కార్యాలయంలో నరసరావుపేట పట్టణ అధ్యక్షుడు రంగిశెట్టి రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. భరతమాత ప్రియ పుత్రుడు, ప్రపంచ యువతను జాగృతం చేసి మార్గనిర్దేశనం చేసిన విశ్వవిఖ్యాత తత్వవేత్త, కర్మయోగి స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని వారికి అంజలి ఘటిస్తూ జాతీయ యువజన దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేసారు. అలాగే స్వామి వివేకానంద తమ ఉపన్యాసాలతో భారతీయ యోగా,వేద విద్యల ఔన్నత్యాన్ని ప్రపంచ ప్రజలకు పరిచయం చేసి భారత దేశం అంటే వేదభూమి అని విశ్వగురువుగా భారత దేశం ప్రపంచానికి ఆధర్శంగా నిలుస్తుందని ఆయన ఉపన్యాసాలు,పర్యటనల ద్వారా భారత కీర్తిప్రతిష్టలను ఉన్నతంగా తీర్చిదిద్దే భాద్యతలు నిర్వర్తించారని అందుకే నేడు ఆయన జయంతిని జాతీయ యువజన దినోత్సవంగా ప్రకటించి ఆయన సంకల్ప దీక్షను భావితరాలకు తెలియచేస్తున్నారని బీజేపీ నాయకులు స్వామి వివేకానంద కీర్తిని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కాకుమాను కోటేశ్వరరావు,ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఇత్తడి కిరణ్,శ్రీ అమ్మా జిలాని, వీహెచ్‌ఎన్ఎస్ అయ్యంగార్, మిరియాల నాగప్రసాద్, పెద్దబాబు, నాగారపు రామారావు, గౌరీశంకర్,శ్రీ శిఖినం అనిల్ ప్రభుదాస్ మరియు పట్టణ ప్రధాన కార్యదర్శి తాడువాయి వెంకట సతీష్ పాల్గొన్నారు.

## ఇండియన్ పేటెంట్ హక్కులు పొందిన సెయింట్ ఆన్స్ ప్రొఫెసర్ రాజేంద్ర ప్రసాద్



**వేటపాలెం, ప్రజాపాలన :** స్థానిక సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి, చీరాలలో ఇసిఇ విభాగ అధ్యాపకునికి ఇండియన్ పేటెంట్ హక్కులు పొందినట్లు కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు మంగళవారం సంయుక్త ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పొగడదండ రవికుమార్ మాట్లాడుతూ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగానికి చెందిన అధ్యాపకుడు డాక్టర్ దేవతోటి రాజేంద్ర ప్రసాద్ "ఎ నావెల్ ఇంప్రూవ్డ్ ఎడ్జి డిటెక్షన్ సిస్టమ్ పర్ కలర్ ఇమేజెస్ విత్ ఫజ్జి ఎంట్రోపి" అనే అంశంపై చేసిన పరిశోధనకు ఇండియన్ పెటెంట్ హక్కులు పొందారన్నారు. ఈ పెటెంట్ ఇమేజ్ ప్రాసెసింగ్ అప్లికేషన్స్, హై కలర్ ఇమేజ్ ట్రాన్స్ మిషన్ లలో ఉపయోగపడుతుందని, మిషన్ విజన్, కంప్యూటర్ విజన్, ఆబ్జెక్టివ్ ట్రాకింగ్‌లో ఉపయోగించ వచ్చునన్నారు. ఈ సందర్భంగా ఇ.సి.ఇ విభాగాధిపతి డాక్టర్ కె. జగదీష్ బాబు, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థిని విధ్యార్థులు అభినందనలు తెలియజేశారు.

## చరిత్రలో అణచివేతలను ఎదిరించిన పరాక్రమవంతులను ఆదర్శంగా తీసుకొందాం:ఆంధ్ర బహుజన ప్రజావేదిక



**అనంతపురం, ప్రజాపాలన :** అనంతపురం జిల్లా, కదిరిలో "ఆంధ్ర బహుజన ప్రజావేదిక"ఆధ్వర్యంలో బహుజన జాతి పరాక్రమవంతుడు వడ్డే ఓబన్న గారి 214వ జయంతి వేడుకలను అతని చిత్ర పటానికి పూలమాల సమర్పించి ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా "పరాక్రమవంతుడు వడ్డే ఓబన్న –అమరహై", "బహుజనుల ఐక్యత–వర్ధిల్లాలి", "బహుజనుల రాజ్యాధికారం–సాధిస్తాం" అంటూ బిగ్గరగా నినాదాలు ఇచ్చిన అనంతరం రాష్ట్ర అధ్యక్షులు అంపావతిని గోవిందు మాట్లాడుతూ "చరిత్రలో అణచివేతలను ఎదిరించిన పరాక్రమవంతులను ఆదర్శంగా తీసుకొందాం" ముఖ్యంగా పరాక్రమవంతుడు వడ్డే ఓబన్న గారి జీవిత చరిత్రను ఆదర్శంగా తీసుకుందామని పిలుపునిస్తున్నాం. వడ్డే ఓబన్న కర్నూలు జిల్లా, కోవెలకుంట్ల ప్రాంతంలో 11.1.1806న వడ్డెర కుటుంబం నందు జన్మించాడు. ఆనాటి రేనాటి ప్రాంతానికి నాయకత్వం వహిస్తున్న సైరా నరసింహారెడ్డి గారికి సమకాలికుడుగా, నమ్మినవ్యక్తిగా పనిచేస్తూ,ఆనాడు తెల్లదొరలు సైరా నరసింహారెడ్డి ని అణచివేసే సమయంలో సాయుధ పోరాటమే ప్రధాన మార్గంగా నమ్మి,తెల్లదొరలను ఎదిరించి వారిపాలిట సింహస్వప్నం అయ్యాడు.బహుజన యువతకు ఒక ఆశాకిరణమై బడుగుల బానిస సంకెళ్లు విడిపించేందుకు పరితపించిన విప్లవ కెరటం. ఇటువంటి పరాక్రమవంతున్ని సైరా నరసింహారెడ్డి సినిమా నందు తక్కువ చేసి చూపించడం జరిగింది. తక్కువ చేసి చూపించిన వారి దుర్మార్గ చర్యలను ఖండిస్తూ,వడ్డే ఓబన్న జీవిత చరిత్రను ఆదర్శంగా తీసుకొని ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీలైన బహుజనులు అందరూ చైతన్యవంతులు కావాలని, బహుజన రాజ్యాధికార సాధన కోసం మాతో కలిసి రావాలని బహుజనులందరికి మనవి చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు అంపావతిని గోవిందు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.ఆర్.హరిప్రసాద్, ఎస్.లక్ష్మన్న, వెంకటేశ్వరగౌడ్,కదిరి టౌన్ కమిటీ కో–కన్వీనర్ చారుపల్లి ఆంజనేయులు,శంకర, రామచంద్ర,కుల్లాయప్ప, తిరుపాలు,రామచంద్ర, శివ తదితరులు పాల్గొన్నారు.

## బిబిహెచ్‌లో వ్యాసరచన, ముగ్గుల పోటీలు



**వేటపాలెం, ప్రజాపాలన:** స్థానిక బండ్ల బాపయ్య హిందూ జూనియర్ కళాశాలలో మహోన్నత వ్యక్తి స్వామి వివేకానందుని 158 జయంతి సందర్భంగా వ్యాసరచన పోటీలను మంగళవారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ తిలక్ మాట్లాడుతూ విద్యార్థులకు వివేకానందుని జీవిత విశేషాలు తెలుపుతూ మనిషి ఉన్నతుడు కావాలంటే మంచి నడవడిక నేర్చుకోవాలన్నారు. నిర్వహించిన వ్యాసరచన పోటీలలో జూనియర్ కాలేజిలో ఎన్. మేరి మొదటి బహుమతి, బాల భవ్య రెండవ బహుమతి, ఫారియా మూడవ బహుమతి పొందగా, హైస్కూల్ విద్యార్థులలో పి.తనుజ మొదటి బహుమతి, ఎం భార్గవి అఖిల రెండవ బహుమతి, షేక్ నజీమా మూడవ బహుమతి పొందారన్నారు. అలాగే సంక్రాంతి సంబరా లను దృష్టిలో ఉంచుకొని విద్యార్థులకు ముగ్గుల పోటీలను నిర్వహించడం జరిగిందన్నారు. అందమైన రంగవల్లులతో సంక్రాంతి ముగ్గుల పోటీలలో కే. ఉమాదేవి మొదటి బహుమతి, వై రజితా నాగలక్ష్మి రెండవ బహుమతి, సి ఎహ్ వాసంతి మూడవ బహుమతి పొందారన్నారు. ఈ కార్యక్రమంలో కోసనం నాగమాంబ (కళాశాల జాయింట్ సెక్రటరీ), ప్రత్తి వెంకట నాగలక్ష్మి (మాజీ వనిత వైష్ణవి క్లబ్ ప్రెసిడెంట్), రిటైర్డ్ ప్రిన్సిపాల్ పింజల ప్రసాద్, బాపయ్య పిఈటీ, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ ఉద్యమ రథసారధి మైనేని వెంకటరత్నం

**గోనెగండ్ల, ప్రజాపాలన న్యూస్ :** ఉపాధ్యాయ ఉద్యమంలో తనకంటూ చెరగని ముద్ర వేసుకుని ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం ఎనలేని కృషి చేసిన వ్యక్తి మైనేని వెంకటరత్నం అని యుటిఎఫ్ మండల అధ్యక్షుడు:యస్. నరసింహులు అన్నారు. మంగళవారం స్థానిక బస్టాండ్ స్కూల్ ఆవరణంలో యుటిఎఫ్ మండల కార్యకర్తల సమావేశంను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో



ముందుగా వర్ధంతి సందర్భంగా మైనేని వెంకటరత్నం గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తదనంతరం వారు మాట్లాడుతూ మైనేని వెంకటరత్నం గారు ఉపాధ్యాయ ఉద్యమం మొదటితరం నాయకులలో చెప్పుకోదగ్గ నాయకులు.

**వెంకటస్వామి జీవితం ఎందరికో ఆదర్శం**

ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించడం ఎనలేని కృషి చేసిన వ్యక్తి. ఈయన తన ఉపాధ్యాయ వృత్తికి స్వచ్ఛందంగా పదవీ విరమణ చేసి ఉపాధ్యాయ ఉద్యమంలో పాల్గొన్న నాయకులు. ఐక్య ఉపాధ్యాయ పత్రిక మొదటి సంపాధకుడు తన పదునైన కలంతో అవినీతిని చెండాడుతూ కార్యకర్తలను ఉద్యమ రథ సారధులుగా తీర్చిదిద్దినవారు. ఈనాటి తరం ఉపాధ్యాయులకు ఆయన స్ఫూర్తి మంతుడు ఇలాంటి వారిని ఆదర్శంగా తీసుకుని సమాజ శ్రేయస్సు కోసం ఉపాధ్యాయ శ్రేయస్సు కోసం, సంఘం అభివృద్ధి కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు మునిస్వామి, రామచంద్ర, నల్లారెడ్డి, నాగేష్, ఖాజాన్న, లింగన్న పాల్గొన్నారు.

# 'కంఠమహేశ్వర స్వామికి సురమాంబ తల్లికి ఘనంగా పూజలు'



**బాపట్ల, ప్రజాపాలన :** జై గౌడ్ ఉద్యమ జాతీయ రాష్ట్ర ఉద్యమ నాయకుల ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ కంఠమహేశ్వర స్వామి కి సురమాంబ తల్లికి ఘనంగా పూజలు నిర్వహించారు అనంతరం జై గౌడ ఉద్యమం రాష్ట్ర అధికార ప్రతినిధి ఉప్పాల మురళి మాట్లాడుతూ పూజా కార్యక్రమం జరిగిన అనంతరం నూతన కమిటీ లు కు శ్రీకారం చుట్టామని ఈరోజు జై గౌడ ఉద్యమం బాపట్ల పట్టణ గౌరవాధ్యక్షులు ఫైనాన్స్ కమిటీ సభ్యులుగా ఐదుగురు నియమించడం జరిగింది ఉప్పాల శ్రీనివాసరావు గౌడ్ మోర్ల సీతారామయ్య గౌడ్ వీరమల్లు రమణ మూర్తి గౌడ్ కర్పూరపు వాసు గౌడ్ కాటూరి సదాశివ రావు గౌడ్ వీరిని గౌరవాధ్యక్షులుగా ఫైనల్స్ కమిటీ సభ్యులుగా నియమించడం జరిగింది వీరు ఈ సందర్భంగా మాట్లాడుతూ జై గౌడ ఉద్యమం కమిటీలో మాకు సేవచేసే భాగ్యం దక్కినందుకు చాలా సంతోషంగా ఉందని మాకు అప్పజెప్పిన పదవులకి పూర్తి స్థాయిలో న్యాయం చేస్తామని పట్టణంలో గౌడ సంఘయుల ఐక్యత కోసం మా వంతు కృషి పూర్తిస్థాయిలో ఉంటుందని మాకు పదవులు ఇచ్చిన జై గౌడ్ ఉద్యమ నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని హర్షం వ్యక్తం చేశారు అదేవిధంగా మురళి గౌడ్ మాట్లాడుతూ గౌడ పెద్దలు ఈ పదవులు తీసుకున్నందుకు చాలా సంతోషంగా ఉందని ఈ ఐదుగురు తో మొదలైన కమిటీలు ఈ నియోజకవర్గంలో పూర్తి స్థాయిలో కమిటీలు వేయడానికి సిద్ధంగా ఉన్నామని అందరూ ఆదరిస్తారనే నమ్మకం తో ఐదుగురు గౌరవ అధ్యక్షులు కి అభినందనలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు గౌడ సంఘం పట్టణ అధ్యక్షులు పరిస రమేష్ గౌడ్ ఉప్పాల హరికృష్ణ గౌడ్ పరిస వెంకట్ గౌడ్ కేసని రాజా గౌడ్ ఉప్పాల వీర స్వామి గౌడ్ వెంకట్రావు గౌడ్ రంగబాబు గౌడ్ ఈ పూజా కార్యక్రమంలో కులమతాలకతీతంగా అందరం పాల్గొనడం ఎంతో సంతోష దగ్గ విషయం గౌడ సంగీయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు

# ఘనంగా స్వామి వివేకానంద జయంతి



**చేబ్రోలు, ప్రజా పాలన :** భారతదేశ ఖ్యాతిని ప్రపంచ మానవాళికి పరిచయం చేసిన వ్యక్తి స్వామి వివేకానంద జయంతి కార్యక్రమం. మండల పరిధిలోని సెల పాడు గ్రామంలో స్థానిక పంచాయతీ కార్యాలయం నందు స్వామి వివేకానంద జయంతి కార్యక్రమం బాపూజీ చిల్డ్రన్స్ పార్లమెంట్ వారి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి సెల పాడు గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్( చేబ్రోలు ఏవో) ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వివేకానంద జీవితం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని, ఆయన ఎన్నో నీతి సూక్తులను తెలిపారని ఆ సూక్తులు మన నిత్య జీవితంలో ఉపయోగపడుతున్నాయని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఐ శివ రామకృష్ణ ప్రసాద్, కన్వీనర్ లక్ష్మణ్ నందన్, ఏ ఈ ఓ శ్రీమతి సునీత, ఉయ్యూరు రాంబాబు, మండల వ్యవసాయ అధికారులు, బాపూజీ చిల్డ్రన్స్ పార్లమెంటు సభ్యులు, గ్రామపంచాయతీ, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# మూడు దుకాణాల్లో చోరీ





**కారంపూడి, ప్రజాపాలన :** మండల కేంద్రమైన కారంపూడి లోని పోలీస్ వెల్ఫేర్ కాంప్లెక్స్ లో చోరీ జరిగిన సంఘటన సోమవారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పోలీస్ కాంప్లెక్స్ లో గుర్తుతెలియని నలుగురు వ్యక్తులు సెల్ ఫోన్ షాప్ నిర్వహిస్తున్న మల్లికార్జునరావు సెల్ పాయింట్ లో ఏడు ఖరీదైన సెల్ ఫోన్లు, నగదు చోరీ చేయగా పక్కనే ఉన్న బట్టల షాపు షట్టర్లు పగలకొట్టి అందులో ఉన్న నగదు చోరీ చేశారు. ప్రక్కనే ఉన్న చెప్పుల షాప్ లో మరో నగదు చోరీ చేశారు గుర్తు తెలియని వ్యక్తులు చాకచక్యంగా చోరీకి పాల్పడ్డారు. ఆ ప్రాంతానికి వచ్చిన ఓ మహిళ షాపులు పగల గొట్టిన విషయాన్ని పోలీసులకు సమాచారం అందించారు. ఎస్సై గల్లా రవికృష్ణ సిబ్బందితో వచ్చి షాపులను పరిశీలించారు. బట్టల షాపులో ఉన్న సీసీ ఫుటేజీని పరిశీలించారు. సీసీ ఫుటేజీ లో నలుగురు గుర్తు తెలియని వ్యక్తులు ముఖాలకు మాస్కులు వేసుకుని చోరీకి పాల్పడినట్లు ఎస్ఐ తెలిపారు. ఆ ప్రాంతానికి గుంటూరు నుండి క్లూస్ టీం పరిశీలించారు. చోరీ జరిగిన ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై గల్లా రవికృష్ణ విలేకరులకు తెలిపారు.

# ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికల అధికారుల పరిస్థితి అయోమయం

**నరసరావుపేట, ప్రజాపాలన :** ఆంధ్రప్రదేశ్ లో ఎన్నికల కమీషన్ తీరు ప్రజల్లో అయేమయంగా ఉందని ఎంఐఎం పార్టీ నరసరావు పేట పట్టణ అధ్యక్షుడు మౌలాలి అన్నారు. ఈ సందర్భంగా ఎంఐఎం పట్టణ అధ్యక్షులు మౌలాలి మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల కమిషన్ తీరుతో ప్రజల్లో అయోమయం.. దేశంలో ఎక్కడ లేని విధంగా మన మన రాష్ట్ర ఎన్నికల కమిషన్ వ్యహారం ఎన్నికలు జరపాల్సిందే అన్న పంతం ఏమిటి ఎన్నికలు కమిషన్ పంతం పై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి దేశంలో ఏ రాష్ట్రంలోనైనా పంచాయతీ పురపాలక ఎలక్షన్ జరపాలంటే ముందుగా ఆ రాష్ట్రప్రభుత్వన్నీ సంప్రదించి సలహా సూచనలతో పాటు సహకారం కోరాల్సిన అవసరం ఉంటుంది మన రాష్ట్ర ఎన్నికల ఏస్ఈసి తీరు దీనికి భిన్నంగా ప్రతిది హై కోర్టులో ఒక పిటిషన్ వేయడం ఆ పిటిష



న్‌పై తీర్పు రాకముందే మీడి యా ముందు కోడ్ అమల్లో ఉంది ఫలానా తారీకు ఎలక్షన్ ఉంది అని ఇప్పటికి పలుమార్లు ప్రకటనలు చేశారు. ప్రజలు ఎన్నికలకమిషన్ మాటలతో అయోమయానికి లోనవుతున్నారు ఒక పక్క కరోనా సెకండ్ వే నడుస్తుంది చాలా జాగ్రత్తగా ఉండాలని కేంద్రఆరోగ్య శ్యాఖ సూచనలుచేస్తుంది. ఆ సూచనలు పట్టించుకోకుండా ఎన్నికలు జపాల్సిందేనని ఒక ఈసి కోర్టుకు వెళ్ళడం సిగ్గు చేటని ఏ ఇంకొ నెల రెండు నెలలు ఆగి పెట్టుకోవచ్చు కదా ఏమి కొంపలు అంటుకున్నాయి అని మౌలాలి అన్నారు స్వయంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం మేము కరోనా వల్ల చాలా ఇబ్బందులు పడి ఉన్నాం ఇప్పుడు ఎలక్షన్ డ్యూటీ లు చేయలేము ఇప్పుడు ఎలక్షన్ పెట్టడం కరెక్టు కాదు కాస్త సమయం తీసుకోండి అని మొత్తుకున్నా వారి మాటలు సైతం పెడచెవిన పెట్టి మొండి గా ముందుకు వెళ్ళడం టీడీపీ పార్టీ వారిని హైదరాబాద్ పార్క్ హయత్ హోటల్ లో కలవడం నిన్నటికీ నిన్న తెలుగు దేశంలో పార్టీ వారు స్యాలువ కప్పి సత్కరించడం చూస్తా ఉంటె ఈ సి పై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి అని ఎంఐఎం పట్టణ అధ్యక్షులు మౌలాలి ప్రకటనలో తెలిపారు.

# ఎమ్మిగనూరు పోలీస్ సర్కిల్ పరిధిలోకి గోనెగండ్ల స్టేషన్

**గోనెగండ్ల ప్రజాపాలనన్యూస్:** కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని గోనెగండ్ల పోలీస్ స్టేషన్‌ను ఎమ్మిగనూరు పోలీస్ స్టేషన్ సర్కిల్ పరిధిలోకి తీసుకువస్తు ప్రభుత్వం ఉత్తర్వలను జారి చేసింది. ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ కుమార్ విస్వజిత్ ఉత్తర్వలు జారిచేశారు. గతంలో నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణలో గోనెగండ్ల మండలం పత్తికొండ నియోజకవర్గం నుండి ఎమ్మిగనూరు నియోజకవర్గంలో చేర్చారు. కానీ గోనెగండ్ల పోలీస్ స్టేషన్ కోడుమూరు పోలీసు సర్కిల్ పరిధిలో ఉండేది. దీంతో శాంతి భద్రతలు సమస్యలు తో పాటు పరిపాలనలో ఇబ్బందులు వచ్చేవి. దీంతో 2004 ఎన్నికలలో గెలుపొందిన ఎంఎల్ఏ చెన్నకేశవ రెడ్డి అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. రాజశేఖర్ రెడ్డి హయంలో మొదలు పెట్టిన ప్రక్రియ నేటికి పూర్తి అయింది. తండ్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి మొదలు పెట్టిన పని నేటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేతుల మీదుగా పూర్తి కావడం విశేషం. నేటి నుండి గోనెగండ్ల పోలీసుస్టేషన్ ఎమ్మిగనూరు పోలీసు స్టేషన్ సర్కిల్ పరిధిలోకి రావడం పట్ల గోనెగండ్ల మండలం ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అలాగే ఎమ్మెల్యే 'ఎర్రకోట చెన్నకేశవరెడ్డి'కి నియోజకవర్గ సీనియర్ నాయకుడు "ఎర్రకోట జగన్మోహన్ రెడ్డ"కి ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు.

# 27వ వార్డులో ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన కమిషనర్ రామచంద్రారెడ్డి.



**నరసరావుపేట. ప్రజాపాలన :** స్థానిక 27వ వార్డులో ఇల్లు లేని మహిళలకు ఇళ్ల పట్టాలను కమిషనర్ రామచంద్రారెడ్డి మాజీ కౌన్సిలర్ గోగుల శంకరమ్మ పంపిణీ చేశారు. సోమవారం 27వ వార్డులో లబ్ధిదారులకు ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నిర్వహిస్తున్న ఇళ్ల పట్టాల పంపిణీ లో భాగంగా,నరసరావుపేట ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల తో నరసరావుపేటలో పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోగుల మనోహర్ యాదవ్, కాకుమాను కోటిరెడ్డి ,వాలంటీర్లు ,సచివాలయ సిబ్బంది, వైసిపి నాయకులు కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# విజ్ఞాన్ నిరులలో వైభవంగా సంక్రాంతి సంబరాలు







**గుంటూరు. ప్రజాపాలన :** గుంటూరు, పలకలూరులోని విజ్ఞాన్ నిరులా మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం సంక్రాంతి సంబరాలు వైభవంగా జరిగాయి. పండుగ సందర్భంగా విద్యార్థినులకు రంగోలి, మెహందీ, గాలిపటాల ఎగరవేత, బొమ్మల కొలువుల ప్రదర్శన పోటీలు నిర్వహించారు. మన పండుగల ప్రాముఖ్యతను తెలిపేలా, దేశ సంస్కృతి సాంప్రదాయాల పట్ల గౌరవం పెంపొందించే దిశగా, విద్యార్థుల్లోని సృజనను వెలికి తీసేలా విభిన్న కార్యక్రమాలు ప్రతి ఏటా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ రాధిక వెల్లడించారు. గొబ్బిళ్లు, రంగవల్లులతో కళాశాల ప్రాంగణంలో సంక్రాంతి శోభ సంతరించుకుంది. ఇంజనీరింగ్, పీజీ విద్యార్థులతో పాటుగా అధ్యాపకులు, సిబ్బంది ఈ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులకు, సిబ్బందికి యజమాన్యం సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపింది.

# ఘనంగా స్వామి వివేకానంద జయంతి

**పొన్నూరు, ప్రజాపాలన :** స్వామి వివేకానంద 158వ జయంతి సందర్భంగా మంగళవారం స్థానిక వైకాపా కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు వివేకా నంద చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. భారతీయ సంస్కృతి సాంప్రదాయా లను ప్రపంచ దేశాలకు చాటి చెప్పడం ద్వారా మనదేశ ఖ్యాతిని ఇనుమడింప జేసిన మహానియుడు వివేకానందుడు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ బోనిగల వేణుప్రసాద్, కోటా శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ శాఖ సలహా మండలి సభ్యుడు వడ్రాణం ప్రసాదరావు, బొద్దులూరి రంగారావు, ఆకుల వెంకటేశ్వరరావు, షేక్ షర్మిల, షేక్ నాజర్,బోయిన శివనాగరాజు, కొల్లూరు శ్రీనివాసరావు, గెరా సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.





ప్రజాపాలన

సంపాదకీయం

బుధవారం 13 జనవరి 2021

# పాపాలకు పరాకాష్ఠ విగ్రహ విధ్వంసం

దేవుని భూములను అన్యాక్రాంతం చేస్తే పాపం తగులుతుంది అధ్యక్షా!' అని వైసీపీ అధ్యక్షుడు, ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దాదాపు మూడేళ్ల క్రితం అసెంబ్లీలో తెలుగుదేశం ప్రభుత్వంపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఆయన అధికారం లోకి వచ్చిన తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో దేవాదాయ శాఖ భూముల ఆక్రమణ, దేవాలయాలపై దాడులు కనీవినీ ఎరుగని స్థాయిలో పెరిగిపోయాయి. ఒక్క రోజు కాదు, రెండు రోజులు కాదు, గత 18 నెలలుగా ఆలయాలపై నిరంతరం దాడులు జరుగుతున్నాయి. టీటీడీ నుంచి సింహాచలం వరకు ఆలయ భూములపై తిమింగలాలు కన్ను వేశాయి. దేవాదాయ శాఖ నిధులను ఎడాపెడా జగన్మోహన్ రెడ్డి తన ఓటు బ్యాంకును పెంచుకునేందుకు ప్రకటించిన పథకాలకు మళ్లిస్తున్నారు. రాష్ట్రమంతటా వాలంటీర్లను నియమించి క్రైస్తవ మత మార్పిడికి ఉపయోగించుకుంటున్నారు. పోలీసు వ్యవస్థను కూడా తమ చెప్పు చేతల్లోకి తీసుకుని జగన్ ప్రభుత్వంలో హిందూ వ్యతిరేక ధోరణులను సోషల్ మీడియాలో ప్రశ్నించిన వారిని సైతం అరెస్టు చేసి భయకంపిత వాతావరణం సృష్టిస్తున్నారు. జగన్ హయాంలో జరిగిన ఈ దుశ్చర్యల వల్ల ఆయనకు ఎంత పాపం తగలాలి? అసలు పాపం అన్న పదానికి ఆయనకు అర్థం తెలుసా?

అంతర్వేది రథం దగ్ధం, దుర్గ గుడిలో సింహాల ప్రతిమల చోరీ, రామతీర్థం లోని కోదండ రామాలయంలో విగ్రహ ధ్వంసం, ఆ ప్రతిమ శిరస్సును కోనేట్లో పడేయడం, రాజమండ్రిలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి విగ్రహం చేతులు విరగ్గొట్టడం, కర్నూలులో ఆంజనేయ స్వామి విగ్రహాన్ని ధ్వంసం చేసి రోడ్డుపై పడేయడం, బిట్రగుంటలో ప్రసన్నాంజనేయ స్వామి రథం దగ్ధం, మంత్రాలయంలో ఆదిశేషుడి పడగలు విరగ్గొట్టడం... ఇలా వందలాది ఘటనలు జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత జరిగాయి. నిజానికి జగన్మోహన్ రెడ్డి వద్ద ఇలాంటి ఘటనలకు సంబంధించిన వివరాలు ఎక్కువగా ఉన్నట్లు ఇటీవల ఆయన చేసిన ఒక ప్రకటనను బట్టి తెలుస్తోంది. తాను సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసిన వెంటనే తన ప్రతిష్ఠ తగ్గించేందుకు ఇలాంటి దాడులు జరుగుతున్నాయని ఆయన విశ్లేషిస్తున్నారు. యథా ప్రకారం మొసలి కన్నీళ్లు కార్చి దేవుడు ఇలాంటి దాడులుచేసిన వారిని క్షమించడని, దేవుడితో రాజకీయాలు ఆడిన వారిని వదిలిపెట్టబోమని వీరంగం ఆడుతున్నారు. నిజానికి దేవాలయాలపై దాడులు చేసిన వారిని జగన్ ఎందుకు క్షమిస్తున్నారు? ఇప్పటి వరకూ వారిలో ఒక్కరిని కూడా ఎందుకు అరెస్టు చేయడం లేదు? అని బిజెపి ప్రశ్నిస్తోంది. అసలు జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ హిందూ మత వ్యతిరేక శక్తులు ఎందుకు రెచ్చిపోతున్నాయి? ఏ ధైర్యంతో ఆ శక్తులు హిందూ మత దేవాలయాలపై, ఆస్తులపై దాడులు చేస్తున్నాయి? అసలు దేవాలయాలపై దాడులు చేయడం తప్పని, తమను అరెస్టు చేస్తారనే భయం వారిలో ఎందుకు కలగడం లేదు? పోలీసు ఉన్నత శాఖలోనే కాక అనేక కీలక పదవుల్లో ఒకే మతానికి చెందిన వారిని నియమించడం వల్లే ఈ మత శక్తులకు ప్రోద్బలం లభిస్తోందా? అన్న ప్రశ్నలు ప్రజల్లో రేకెత్తుతున్నాయి.

కొండను త్రవ్వి ఎలుకను పట్టిన చందంగా విజయనగరం జిల్లా రామతీర్థం ఘటనలో దైవ ప్రతిమను ధ్వంసం చేయడానికి ఉపయోగించిన ఎలెక్ట్రిక్ రంపాన్ని తాము కనిపెట్టామని, రాజమండ్రిలో కూడా ఆలయ దాడికి ఇదే రంపాన్ని ఉపయోగించారని సిఐడి పోలీసులు, శాంతి భద్రతల విభాగం ఉన్నతాధికారులు ప్రకటన చేయడం హాస్యాస్పదంగా ఉన్నది. అంతర్వేదిలోని చర్చిలో రెండు అద్దాలు పగిలితేనే 43 మందిని అరెస్టు చేసిన పోలీసులు హిందూ దేవాలయాలపై కొన్ని నెలలుగా వరుసగా దాడులు జరుగుతున్నా ఎవర్నీ అరెస్టు చేయకపోగా రంపాన్ని కనుక్కున్నామని చెప్పడం దారుణం. ముఖ్యమంత్రి స్వంత నియోజకవర్గం పులివెందులలో ఆలయంపై దాడి జరిగినా చర్య తీసుకోలేని పోలీసులు, పుంగనూరులో పెద్దిరెడ్డి అరాచక పాలన అంతమై త్వరలో కాషాయజెండా ఎగురుతుందని, నియంతల పాలన ఇక సాగదని ఫేస్‌బుక్‌లో పోస్టులు చేసిన పాపానికి ఆగమేఘాలపై ఇద్దరు యువకులను అరెస్టు చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వం, పోలీసు వ్యవస్థ ఏ మత ప్రయోజనాలకు తోడ్పడుతున్నదో అర్థం చేసుకోవడానికి ఈ రెండు ఉదంతాలు చాలవూ!

వైఎస్ జగన్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ దేవాదాయ శాఖ నిధులను ఆయన ప్రకటించిన అమ్మఒడి, జగనన్న ఆసరా, వాహన మిత్ర, వైఎస్సార్ నేతన్న నేస్తం వంటి రకరకాల పథకాలకు మళ్లిస్తున్నారు. దేవాదాయ శాఖకూ ఈ సంక్షేమ పథకాలకు సంబంధం ఏమిటి? కొవిడ్ మూలంగా తమ శాఖ ఆదాయం తగ్గినందువల్ల ఆలయ సిబ్బంది జీతాలు చెల్లించే స్థితిలో లేమని, దశల వారీగా చెల్లించే ప్రయత్నం చేస్తామని దేవాదాయ శాఖ కమిషనర్ స్వయంగా ప్రకటించారు. తమ ఉద్యోగులకు జీతాలు చెల్లించలేని దేవాదాయ శాఖ వివిధ కులాల, వృత్తుల వాళ్ల సంక్షేమ పథకాలకు నిధులు ఎలా ఇవ్వగలుగుతోంది? కేంద్రం నుంచి ఏ నిధులు మంజూరైనా వాటిని వెంటనే ఏదో ఒక పథకానికి మళ్లిస్తున్నారని స్పష్టంగా తేలింది. ఒకరి పొట్టకొట్టి మరొకరి పొట్ట నింపుతున్నట్లు నాటకాలు ఆడడం, ఒక శాఖ నుంచి మరో శాఖకు నిధులు బదిలీ చేయడం జగన్‌కు వెన్నతో పెట్టిన విద్యగా కనపడుతోంది. అసలు పథకాలు ప్రకటించేటప్పుడు అందుకు తగ్గ బడ్జెట్ ఉన్నదా, ఎలా నిధులు కేటాయిస్తారు అన్న విషయం కూడా పట్టించుకోకుండా విచ్చలవిడిగా ప్రకటనలు ఎలా చేస్తారు?

ఆంధ్రప్రదేశ్‌లో లక్ష ఎకరాల ఆలయ భూమి ఆక్రమణలో ఉన్నట్లు దేవాదాయ శాఖ అధికారికంగా తెలిపింది ఈ భూముల ఆక్రమణ విషయంలో జగన్ ప్రభుత్వం ఏమి చేయదలుచుకుంది? వాటిని క్రమబద్ధీకరించదలచుకున్నారా స్పష్టం చేయాలి. సింహాచలంకు చెందిన కోట్ల రూపాయల విలువైన భూముల ఆస్తులపై కన్ను వేసిన జగన్ ప్రభుత్వం ఈ భూముల విషయంలో పారదర్శకంగా వ్యవహరించే అవకాశాలు లేవు. అధికారంలోకి రాగానే టీటీడీ భూముల వేలంపై జగన్ ప్రభుత్వం కన్ను వేసిన విషయం ఎవరికీ తెలియనిది కాదు. ఇదే ప్రయత్నం తెలుగుదేశం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు హయాంలో కూడా జరిగిన విషయం మరిచిపోరాదు. అర్చక వ్యవస్థకు జరుగుతున్న అన్యాయాన్ని సరిదిద్దేందుకు ప్రయత్నించిన నాటి బ్రాహ్మణ కార్పోరేషన్ చైర్మన్ ఐవైఆర్ కృష్ణారావును ఉన్నపళాన తొలగించిన సంగతి చరిత్ర పుటల్లో రికార్డు అయింది. ఇప్పుడు ఇదే చంద్రబాబు ఆలయాలు, పూజారులపై దాడుల గురించి వాపోవ డం విడ్డూరం.

జగన్ హయాంలో ఆలయాలు, వాటి ఆస్తుల విషయంలో జరుగుతున్న దుర్మార్గాలు గతంలో ఏ ప్రభుత్వ హయాంలోనూ జరగలేదు. రాష్ట్రంలో ఓటు బ్యాంకును సంఘటితం చేసుకోవడం కోసం మత మార్పిడులను ప్రోత్సహించేందుకు గ్రామస్థాయి నుంచి వాలంటీర్లను నియమించడం వంటి కుత్సిత ఆలోచన ఏ ప్రభుత్వాధినేతా చేయలేదు. గ్రామాలనుంచి కొన్ని వర్గాలను, శక్తులను ప్రోత్సహించి, వారికి ఆర్థిక, ఇతర ప్రయోజనాలను కల్పించడం ద్వారా సంఘటితం చేసేందుకు వ్యూహరచన చేసిన ఘనచరిత్ర ఏ ముఖ్యమంత్రికీ లేదు. రాష్ట్రంలో అభివృద్ధిని, ఆర్థిక పునర్నిర్మాణాన్నీ గాలికి వదిలేసి, కేవలం ఓట్లను దండుకోవడంపైనే దృష్టిపెట్టి కాలక్షేపం చేసిన ముఖ్యమంత్రి జగన్ మినహా ఆంధ్రప్రదేశ్ చరిత్రలో మరెవరూ లేరు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన పథకాలకు తమ పేర్లను ప్రకటించుకోవడం, మళ్లించడం గతంలో ముఖ్యమంత్రులు కూడా చేశా రు. కాని పథకాల పేరుతో ప్రజలను ప్రలోభపెట్టి వారిని వర్గాలుగా, మతాలుగా విడదీసి, కేవలం ఎన్నికల రాజకీ యాల కోసమే ప్రభుత్వ పాలన అన్న విధంగా వ్యవహరించిన నాయకుడు మరొకరు లేరు. శాసన సభ్యులను, పార్టీ కార్యకర్తలను అరాచకాలకు, ప్రత్య ర్థులను బెదిరించేందుకు ప్రోత్సహించి మొత్తం రాష్ట్రంలోనే ఫ్యాక్షనిజానికి తెర లేపిన నేత ఇంకొకరు లేరు. ఆఖరుకు పోలీసు వ్యవస్థను కూడా తనకు అను కూలంగా మార్చుకుని రాష్ట్రంలో చట్టా లకు, న్యాయానికి తగిన విలువ లేకుం డా చేసిన హింసా ప్రవృత్తి గల నాయ కత్వం మనకేనాడూ లభించలేదు. గడచిన 18 నెలల్లోనే రాష్ట్ర ప్రజలు ఇలాంటి నాయకత్వం లభించినందుకు తమను తాము ఓదార్చుకునే పరిస్థితిలో పడ్డారనడంలో సందేహం లేదు. దేశ మంతటా అనేక రాష్ట్రాల్లో ఇలాంటి అరాచకశక్తులు తమకు అడ్డుఉండదనే ఇన్నాళ్లూ ధై ర్యంతో వ్యవహరించారు. కానీ భారతీ య జనతా పార్టీ ప్రవేశిం చగానే ప్రజ ల్లో ఆ అరాచకశక్తుల నుంచి తమకు విముక్తి లభిస్తుందనే ధైర్యం ప్రవేశిం చింది. బిహార్, త్రిపుర లాంటి రాష్ట్రా ల్లోనే అరాచక పాలనకు ప్రజలు అం తం పలికారు. తెలంగాణలో కేసీఆర్ అరాచక పాలనకు బిజెపియే ప్రత్యా మ్నాయమని ప్రజలు ఇప్పటికే తేల్చారు. బెంగాల్ ఎన్నికల్లో మమత దుష్ట పాలనకు ప్రజలకు చరమ గీతం పాడడం ఖాయం. కనుక జగన్ ప్రభు త్వం హిందూ మనోభావాలతో చెలగా టమాడుతూ ప్రదర్శిస్తున్న స్వైర విహారా నికి కూడా ప్రజలు తగిన జవాబు ఇచ్చే సమయం ఎంతో దూరంలో లేదు.

## నిజమైన సంక్రాంతి

పైరుచేలు పరవశించి.. ఫలసాయం బండినెక్కి..సంతోష సంరంభాల మధ్య రైతు లోగిళ్లకు చేరే సందర్భం ఇది. అనేకమంది చేతివృత్తిదారులు, శ్రామిక జనులూ అందించే సహాయ సహకారాలతో, సాధన సంపత్తితో సేద్యం ఒక ఉమ్మడి కార్యంగా జరుగుతుంది. ఎండావానలను తట్టుకొని, తెగుళ్ల ఇక్కట్లను దాటుకొని, క్రిమికీటకాది జీవాల నష్టాలను నెట్టుకొని... తుది ఫలం చేతికందే శుభతరుణం ఇది. ఇలా అందరి శ్రమా ఫలించి, పంట కల్లం నుంచి ఇళ్లకు చేరే సందర్భమే ఊరందరి కళ్లకు ఓ అద్భుత పర్వదినం. అప్పుడు మనసు లోగిళ్ల నుంచి ఉప్పిల్లే ఆనంద సందళ్ల పరవళ్లే సంక్రాంతి పండగ.కాలాలు చాలా చాలా మారి, ఆధునిక సదుపాయాలు చాలా చాలా సమకూరి ... అనేక రంగాలు ఆరంభ రూపురేఖలతో పోల్చలేనంతగా మారిపోయాయి. కొన్ని కొన్ని మార్పులు మినహా ... భూమి, రైతు, శ్రమ అనే త్రిముఖ బంధం ముడిపడి ఉన్న వ్యవసాయరంగం మాత్రం మౌలిక స్వభావంతోనే శోభిల్లుతోంది. సేద్యాన్ని ఒక వ్యాపారంగా, లాభాలు మొలిసే క్షేత్రంగా రైతులు భావించరు. మట్టిలోంచి అన్నాన్ని మొలకెత్తించే కార్యాన్ని తరతరాల అనుబంధంగా, ఒక జీవావసర ప్రక్రియగా తలపోస్తారు. పాడిపంటలు చేతికందే సందర్భాలను పరమానందంగా స్వీకరిస్తారు. అందుకనే సంక్రాంతి నూటికి నూరుపాళ్లూ వ్యవసాయ పండగ. గ్రామీణుల ముంగిళ్ళలో ముగ్గులై, లోగిళ్లలో సంతోష కాంతులై వెల్లివిరిసే పండగ.

పెద్ద పండగ పేర జరిగే సందళ్ల వెల్లువ ఒక రోజుతోనో, ఒక వారంతోనో ఆగిపోదు. భోగి, సంక్రాంతి, కనుమగా మూడ్రోజులు శోభిల్లిబీ తరువాత తీర్థాలుగానూ, తిరునాళ్లుగానూ జనవరి నెలంతా జోరుగా సాగుతుంది. బతుకు తెరువు కోసం ఎక్కడెక్కడికో వెళ్లిన వారంతా ఈ సందర్భంగానే ఊరి ఒడికి చేరతారు. మునుపటి ముచ్చట్లతో, ఇప్పటి కబుర్లతో సేదతీరతారు. విడివిడిగా బతికే కుటుంబాలు ఒక మూలకుదురు దరికి చేరుకుంటాయి. బంధాలూ అనుబంధాలతో కనువిందుగా భాసిస్తాయి. కలివిడి జనంతో ఊళ్లు ఉత్సాహంగా ఉప్పొంగుతాయి. అమ్మల, అమ్మమ్మల కళ్లు ఆనందంతో చిప్పిల్లుతాయి. మనిషికి నేలకూ ఉన్న బంధం, మనిషికి మనిషికీ ఉన్న అనుబంధం గురించి పట్నం పిల్లలకు కాస్తయినా తెలుసొస్తుంది. సంక్రాంతిని సేద్యంతో ముడిపెట్టి, రైతు సౌభాగ్యంతో మేళవించి ఎన్నో సినిమాలు వచ్చాయి. బోలెడు కథలూ, కవిత్వాలూ పొంగిపొర్లాయి. వెండితెర మీద సంక్రాంతి ఎప్పుడూ వన్నె తరగని రీతిలోనే వెలుగొందుతుంది.పండగ సందర్భంగా వ్యాపారాలు ఇబ్బడిముబ్బడిగా సాగుతాయి. అనేక రకాల ఆఫర్లు వెల్లువెత్తుతాయి. వీధివీధినా వివిధ పోటీలు నడుస్తాయి. ఉన్న మేరకు జనం చేతిలోని సొమ్ము కొనుగోళ్లతో మారకం జరుగుతుంది. ఆ మేర చాలామందికి ఉపాధీ, ఆదాయమూ సమకూరతాయి. మొత్తం అన్నింటినీ గుర్తించి గణిస్తే.. ఈ సందర్భంగానూ కార్పొరేట్ల ఖాతాలో జమయ్యే సొమ్మే ఎక్కువ. పర్వదినానికి మూల కారణమైన వ్యవసాయానికి, రైతుకూ దఖలు పడేది తక్కువ. కర్షకుడి సంక్షేమం గురించి మన పాలకులు తగినంతగా పట్టించుకోకపోగా, మరింత నష్టపరిచే చట్టాలను, మార్పులను బలవంతాన రుద్దేందుకు ప్రయత్నిస్తున్నారు. అందుకనే ఈ పండగ రోజుల్లో కూడా ఎముకలు కొరికే చలిలో లక్షల మంది అన్నదాతలు ఢిల్లీ సరిహద్దున నిరసన స్వరాలు వినిపిస్తున్నారు. రైతు వ్యతిరేక చట్టాల ఉపసంహరణకు ససేమిరా అంటున్న బిజెపి.. రాష్ట్రంలో విగ్రహాల పేరిట అనవసర ఉద్రేక ఉద్వేగాలను ఎగదోస్తోంది. దాని విద్వేష రాజకీయ ఎజెండాలో చిక్కుకొని పాలక వైసిపి, ప్రతిపక్ష టిడిపి లు రాష్ట్ర భవిష్యత్తుకు చేటు తెస్తున్నాయి. పనికి రాని సరంజామాను భోగిమంటల్లో ఆహుతి చేయడం ఓ ఆనవాయితీ! ఈసారి అలాంటి చెత్త వస్తు జాబితాలో మూడు వ్యవసాయ నల్ల చట్టాలను జోడించండి అన్న రైతు సంఘాల పిలుపు సమంజసంగానే ఉంది. 'రైతు రారాజై రాణించినప్పుడే దేశం వెన్నెముక నిటారుగా నిలబడుతుంది. రైతు ముఖాన సంతోష కాంతులు చిందినప్పుడు నిజమైన సంక్రాంతి అనబడుతుంది.'

# చరిత్ర తెలియకపోతే...!

'చరిత్ర తెలియనివాళ్లు చరిత్ర నిర్మించలేర'ని స్వతంత్ర భారత రాజ్యాంగ రచనలో కీలక పాత్ర నిర్వహించిన అంబేద్కర్ అన్నారు. ఆయన మహా మేధావి, న్యాయశాస్త్ర నిష్ణాతుడు. ఆయన మాటలు అక్షర సత్యాలు. నిజమే–చరిత్ర తెలియని వాళ్లు సరికొత్త చరిత్ర నిర్మించలేరు. గత చరిత్రను మార్చడానికి కంకణబద్ధులైన కొందరు పెద్దలు ఒక మతానికి చెందిన వారందరూ దేశభక్తులని అంటున్నారు! దేశ భక్తికి, మతానికీ ముడిపెట్టడమే అసమంజసం. బహుశా వీరికి ఇటీవలి చరిత్ర సైతం తెలియదని, తెలిసినా ఆ కళంక, కల్మష [illegible] మరుగుపరచాలనుకుంటున్నారని అన్పిస్తున్నది.మన దేశ చరిత్రలో ద్రోహం, మిత్రద్రోహం, బంధుద్రోహం గురించి తెలుసుకోవడానికి కృతయుగం, త్రేతాయుగాల వరకు వెళ్లి చరిత్ర గర్భాన్ని ఛేదించి, శోధించవలసిన అవసరంలేదు. పృథ్వీరాజ్ చౌహాన్, జయచంద్రుల (అల్లుడు, మామ) దగ్గర మొదలు పెట్టితే చాలు. 1857లో, ప్రథమ భారత స్వాతంత్ర్యసమరంలో పరాజయం పాలు కావడానికి ప్రధాన కారణం ఆంగ్లేయుల బలం కాదు, కొందరి దేశభక్తి రాహిత్యం, దేశద్రోహం. తర్వాత మరో 90ఏండ్లు ఈ 'హిందుస్థాన్'లో ఆంగ్లేయ పాలన కొనసాగి, స్థిరపడడానికి, ఈ దేశం మూల్గులను పీల్చడానికి ప్రధాన కారణాలు మన అనైక్యత. పరస్పర ద్వేషం. ముఖ్యంగా ద్రోహబుద్ధి, దేశభక్తి లోపించడం. స్వాతంత్ర్యానంతరం నాయకులుగా చలామణి అయిన వారు కొందరు (ఉన్నత పదవులలో కూడా కూర్చున్నవారు!) బ్రిటిష్ పాలనలో పాలకుల తొత్తులుగా వ్యవహరించి పోలీసు స్టేషన్లలో క్షమార్పణ పత్రాలు రాసి ఇచ్చారు. ఈ రాసిన వారిలో కొందరు పెద్దలున్నారని చరిత్ర చదివితే తెలుస్తుంది. అంబేద్కర్ కోరింది ఇదే. 'సారేజహాసె అచ్ఛా హిందూస్తాన్ హమారా..' గీతం రాసింది హిందువు కాదు! 1965లో పాకిస్థాన్‌తో యుద్ధం జరిగినపుడు పాక్ పాటన్ టాంక్ పై ప్రాణాన్ని లెక్కచేయకుండా ఎక్కి దాన్ని ధ్వంసం చేసి, యుద్ధ రంగంలో హిందుస్థాన్ గౌరవాన్ని ఇనుమడింప జేసింది హిందూ సైనికుడు కాదు. నేతాజీ ఆజాద్ హింద్ ఫౌజ్‌లో ప్రముఖ సేనానులందరూ హిందువులు కాదు. స్వాతంత్ర్య ప్రదాత, జాతిపిత గాంధీజీని (ఒక నైష్ఠిక హిందువును) ఒక ప్రార్థనా సమావేశంలో హత్య చేసింది ఒక మతోన్మాది. అలాంటి ఉన్మాదికి ఒక మతాన్ని ఆపాదించలేం.దేశ ప్రజలు అనాదినుంచి సంస్కరణలను, అవి ఏ రూపం లో ఉన్నప్పటికి వాటిని ఆహ్వానించారు. సంస్కర్తలను ప్రజలు చిత్తశుద్ధితో అనుసరించారు. సనాతన హిందూమతంలో, ధర్మంలో వచ్చినన్ని సంస్కరణలు బహుశ ఇంకే మతంలోను రాలేదేమో. క్రీస్తుకు పూర్వం 500 ఏండ్ల కిందటనే మహావీరుడు, గౌతమబుద్ధుడు అంధ విశ్వాసాలను, దుష్ట సంప్రదాయాలను వ్యతిరేకించి జైన, బౌద్ధ మతాలను సృష్టించారు. ఆధునిక చరిత్రలో, 19వ శతాబ్ది ఆరంభంలో రాజా రామ్‌మోహన్ రాయ్ బ్రహ్మసమాజాన్ని, దయానంద సరస్వతి ఆర్య సమాజాన్ని సంస్కరణ ఉద్యమాలుగా ప్రారంభించారు. క్రీస్తుశకం 8వ శతాబ్దంలో ఆదిశంకరాచార్యులు, 11వ శతాబ్దంలో భగవద్రామానుజులు హైందవ మతంలో గొప్ప సంస్కర్తలు. ఈ మహా ప్రవక్తల



సంస్కరణలు మహత్తర సామాజిక [illegible] దోహదపడ్డాయి. పూర్వపు హైదరాబాద్ సంస్థానంలో వ్యవసాయ మార్కెట్ కమిటీల ఏర్పాటు సంస్కరణలే. విముక్తి అనంతరం హైదరాబాద్ రాష్ట్రంలో మొదటి ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు వ్యవసాయ కౌలుదారుల హక్కుల పరిరక్షణ కోసం చేసిన చట్టం చరిత్రాత్మకమైనది. భూస్వాములు మినహా ఇతరులెవరూ ఈ చట్టాన్ని వ్యతిరేకించలేదు. స్వతంత్ర భారతంలో వచ్చిన మొదటి వ్యవసాయక విప్లవకర చట్టం ఇది.వ్యవసాయ రంగంలో సమగ్ర, మౌలిక సంస్కరణల నిమిత్తం పి.వి. నరసింహారావు ముఖ్యమంత్రిగా భూగరిష్ట పరిమితి చట్టాన్ని 50 ఏండ్ల కిందట ప్రవేశ పెట్టి సంచలనం సృష్టించారు. వ్యవసాయ రంగంలో సంస్కరణల కోసం తహతహలాడుతున్న వారందరు పీవీ భూసంస్కరణల చట్టాన్ని హృదయ పూర్వకంగా ఆహ్వానించారు. పీవీ భూసంస్కరణల చట్టంపై ఆయనకు సన్నిహితుడైన ప్రముఖ న్యాయవాది, రాజకీయ నాయకుడు ఇ. అయ్యపురెడ్డి ఒక సమగ్ర విశ్లేషణ, వ్యాఖ్యాన గ్రంథం రచించారు. ఇంగ్లీషులో అది చాల పెద్ద గ్రంథం. దాన్ని నేను వెంటనే సరళ భాషలో, ప్రామాణికంగా తెలుగులోనికి అనువదించాలని అయ్యపురెడ్డి పట్టుపట్టారు. నేను తెలుగులోకి అనువదించిన గ్రంథం ప్రచురితమైంది. దాని కాపీల కోసం అన్ని వర్గాల వారు, విశేషించి వ్యవసాయదారులు, రైతులు క్యూలలో నిలిచారు. పీవీ భూసంస్కరణలకు లభించినట్లే ఆయన వివిధ శాఖల మంత్రిగా ఉన్నప్పుడు తెచ్చిన వివిధ సంస్కరణలకు అపూర్వ ఆదరణ లభించింది. తర్వాత కేంద్రమంత్రిగా అమలు జరిపిన విద్యావిధాన సంస్కరణలకు, ప్రధానిగా ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలకు దేశ ప్రజల ఏకగ్రీవ ఆమోదం లభించింది. పీవీ ఆర్థిక సంస్కరణలు భావిభారతానికి మార్గదర్శకమైనవి. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా కేసీఆర్ గత ఆరేండ్లలో విద్యుత్, జల వినియోగం తదితర రంగాల్లో ప్రవేశపెట్టిన పథకాలు, కార్యక్రమాలన్నీ అపూర్వ సంస్కరణలు. ఈ పథకాలన్నీ రాష్ట్ర ప్రజల అఖండ హర్షామోదాలను పొంద డం విశేషం. కేంద్రప్రభుత్వపు ఇటీవలి వ్యవసాయ బిల్లులు దేశప్రజల తీవ్ర వ్యతిరేకతకు గురి కావడం విచిత్రం.ఆధునిక చరిత్రలో, 19వ శతాబ్ది ఆరంభంలో రాజా రామ్‌మోహన్ రాయ్ బ్రహ్మసమాజాన్ని, దయానంద సరస్వతి ఆర్య సమాజాన్ని సంస్కరణ ఉద్యమాలుగా ప్రారంభించారు. క్రీస్తుశకం 8వ శతాబ్దంలో ఆదిశంకరాచార్యులు, 11వ శతాబ్దంలో భగవద్రామానుజులు హైందవ మతంలో గొప్ప సంస్కర్తలు.





# 15న ముఖ్యమంత్రిపర్యటన నిమిత్తం ఏర్పాట్లు ముమ్మరం చేసిన అధికారులు

*తిరుమల తిరుపతి దేవస్థానం, హిందూ ధర్మ ప్రచార పరిషత్ వారి ఆధ్వర్యంలో 108 గోవులతో నిర్వహించనున్న "గోపూజ" కార్యక్రమం*




**నరసరావుపేట, ప్రజాపాలన :** దేవాదాయ కమీషనర్ వారి ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా 950 దేవాలయాల్లో అదే రోజు గోపూజ నిర్వహణ నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఇంతటి బృహత్తర కార్యక్రమం నరసరావు పేట లో నిర్వహించటం మా ప్రాంత వాసులకు మహద్భాగ్యం అని అన్నారు. ప్రమాణ స్వీకారం చేసిన తరువాత మొట్టమొదటిసారి ప్రియతమ ముఖ్యమంత్రి వర్యులు నరసరావుపేటకు విచ్చేయటం శుభదాయకం అని,జనవరి 15 న సాయంత్రం గం.3:45ని.లకు స్థానిక జిల్లా స్పోర్ట్స్ అథారిటీ స్టేడియంలో ఈ బృహత్తర కార్యక్రమం నిర్వహించుటకు సంకల్పించి ఏర్పాట్లు చేస్తున్నామని, టీటీడీ వారి ఆధ్వర్యంలో గోపూజ తో పాటుగా కామధేను హెూమం కూడా నిర్వహిస్తాం మని తెలిపారు. ఈ హెూమము వలన 150 కిలోమీటర్ల ప్రాంత పరిధిలో ప్రజలంతా సుఖ సంతోషాలతో,సిరి సంపదలతో తులతూగుతారని బ్రహ్మర్షులు తెలిపారు. ఈ కార్యక్రమం వలన మన ప్రాంతం మాత్రమే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా సుఖ సంతోషాలు విరియాలని ఆశిస్తున్నా. ఈ కార్యక్రమానికి సంబంధించి అన్ని రకాల ఏర్పాట్లు పగడ్బంధీగా చేస్తున్నాం కావున ప్రజలంతా ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని కోరుతున్నాం. టీటీడీ ఏఈవో ధర్మారెడ్డి మాట్లాడుతూ నరసరావుపేట నందు గోపూజ నిర్వహణ టీటీడీ వారి ఆధ్వర్యంలో ఒక మహత్తర కార్యక్రమంగా జరుగుతుంది. ఈ కార్యక్రమానికి గౌరవ ముఖ్యమంత్రి వర్యులు వై .ఎస్ జగన్మోహన్ రెడ్డి హాజరుకానున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 950 దేవాలయాల్లో ఈ కార్యక్రమంలో అదే రోజు అదే సమయానికి నిర్వహించేలా టీటీడీ ఏర్పాట్లు చేస్తోంది. ఇక్కడ కార్యక్రమానికి సంబంధించి అన్ని రకాలుగా పరిశీలన చేసిన అనంతరం స్టేడియం నందు హెూమం ఏర్పాటుకు స్థానిక శాసనసభ్యులు వారికి దిశానిర్దేశం చేయటం జరిగింది.ఎమ్మెల్యే వారిపై పూర్తి నమ్మకం ఉంది .వారు ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహిస్తారని అన్నారు. గోపూజ చక్కగా జరగాలని రాష్ట్ర మంత సుభిక్షంగా ఉండాలని ఆశిస్తున్నా. పుణ్యక్షేత్రం అయిన కోటప్పకొండను దర్శించటం జరిగింది.ఇక్కడ ఏర్పాట్లు, దేవాలయ నిర్వహణ చాలా అద్భుతంగా ఉన్నాయి. టీటీడీ జెఈవో, బసంత్ కుమార్ మాట్లాడు తూ రాష్ట్ర వ్యాప్తంగా హిందూ ధర్మ ప్రచార పరిషత్ వారి ఆధ్వర్యంలో 950 దేవాలయాల్లో ఈ కార్య క్రమంలో నిర్వహిస్తున్నాం. ముఖ్యంగా ఉన్నత ఆలయాలైన 6 ప్రాంతాల్లో, టీటీడీ పరిధిలోని 50 బి గ్రేడ్ ఆలయాల్లో అదే సమయానికి ఘనంగా పూజలు నిర్వహిస్తాం. స్థానిక ఎమ్మెల్యే మాకు పూర్తి సహకారాన్ని అందిస్తున్నారు. కావున ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయగలరని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న టీటీడీ ఏఈవో ధర్మారెడ్డి , జెఈఓ బసంత్ కుమార్, శాసనసభ్యులు డా. గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి , జిల్లా కలెక్టర్ శామ్యూల్ ఆనంద్ కుమార్ ,ఎస్పీ విశాల్ గున్ని ,సబ్ కలెక్టర్ శ్రీ వాస్ నుపూర్ అజయ్ కుమార్ , డీఎస్పీ విజయ భాస్కర్ రావు ,మునిసిపల్ కమిషనర్ రామచంద్ర రెడ్డి , ఎమ్మార్వో రమణ నాయక్ స్థానిక అధికారులు పాల్గున్నారు.

# రాజకీయ లబ్ధికై మాల మాదిగల మధ్య చిచ్చుకు కుట్ర : మేదర సురేష్ కమార్



**విజయవాడ, జనవరి11 (ప్రజా పాలన) :** టిడిపి నాయకులు మాల – మాదిగ సామాజికవర్గాల మధ్య చిచ్చు పెట్టే విధంగా కుట్రలు చేస్తున్నారని మాల–మాదిగ ఐక్యవేదిక కన్వీనర్ మేదర సురేష్ ఆరోపించారు. సోమవారం గాంధీ నగర్ స్థానిక ప్రెస్ క్లబ్ లో మాల మాదిగల ఐక్య వేదిక ఆధ్వర్యంలో తమ సామాజిక వర్గాలకి వైసీపీ ప్రభుత్వం సంక్షేమ ఫలాలు అందిస్తుంటే ప్రతిపక్ష పార్టీ నీచ రాజకీయాలు చేయడం సరికాదని అన్నారు. రాజకీయ పార్టీలు రాజకీయ లబ్ధికై కోసం మాల–మాదిగల మధ్య అనేక అంతరాలు సృషించారని ఆరోపించారు. ప్రతిపక్షంలో ఉన్న సామాజికవర్గాల పెద్దలు మాల–మాదిగ సామాజిక వర్గాల మధ్య వైరం సృష్టించవద్దని హితవుపలికారు. మాలమాదిగలు ఐక్యంగా ఉన్నారని అన్నారు. పెద్దలుగా వ్యవహరిస్తూన్నా వ్యక్తులు మా మధ్య చిచ్చులు పెట్టి రాజకీయ కుట్రలు చేస్తుందని అన్నారు. సామాజికంగా తమ సామాజికవర్గం ఇంకా వెనుకబడే ఉందని, తమ హక్కుల కోసం ఐక్యంగా ఉండి పోరాడుతామని స్పష్టం చేశారు. వైసీపీ ప్రభుత్వం సంక్షేమ ఫలాలు అందిస్తుంటే ప్రతిపక్ష పార్టీ రాజకీయ కుట్ర పన్నుతుందని మండిపడ్డారు. మాల–మాదిగ సామాజిక ఐక్యత కోసం త్వరలో బస్సు యాత్ర చేపడుతామని పేర్కొన్నారు. బీఆర్ అంబేద్కర్ జేఏసీ అధ్యక్షుడు తుమాటి బాబురావు మాట్లాడుతూ మాల మాదిగలు అన్న దమ్ముల వలే కలసి ఉన్నారని మాల–మాదిగ ల ఐక్యత చెడగొట్టేందుకు కుట్రలు జరగుతున్నాయని ఈ కుట్రలకు బలి అవ్వొద్దని సూచించారు. బడుగు–బలహీన వర్గాలు ఆర్థికంగా బలపడేందుకు జగన్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకలు ప్రవేశాలు పెడుతున్నారని చెప్పారు. అన్నద మ్ముల లాంటి వ్యక్తుల మధ్య చిచ్చు లు పెట్టవద్దని కోరారు. మాల మాదిగలు చేతికి ఐదు వేళ్ళని కలిసే ఉంటామని అన్నారు.నాడు 32వ రాజ్యాంగ సవరణకు పార్లమెంట్ ఆమోదం పొందలేక పోతుంటే డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జగ్జీవన్ రావు సహాయంతో 32 వ రాజ్యాంగ సవరణ చేశారని అన్నారు. అదే విధంగా పార్లమెంటు లో జగ్జీవన్ రావుకు పదవి రావడానికి అంబేద్కర్ సహాయం చేశారని అన్నారు.ఈ కార్యక్రమంలో పిళ్ళావెంకట, విలియం రాజ్ పాల్గొన్నారు.

## కోడిపందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు

**చందర్లపాడు, జనవరి 12 ప్రజాపాలన :** సంక్రాంతి పండుగ పురస్కరించుకొని ఎవరైనా కోడిపందేలు జూదం లాంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే స హిం చేదిలేదని ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని స్థా నిక తహసీల్దార్ ఒకప్రకటనలో తెలిపారు.ఈ సం క్రాంతి ని ఎవరి ఇళ్లలో వాళ్ళు ఆనందంతో జరుపు కోవాలని చూచించారు.

## పండుగ సందర్భంగా కోడి పందేలు, పేకాట ఆడితే కఠిన చర్యలు : ఎస్ ఐ ఉదయ బాబు



**నకరికల్లు, ప్రజాపాలన :** మండల కేంద్రమైన నకరికల్లు లో మీడియా సమావేశం నిర్వహించిన నకరికల్లు ఎస్ఐ పి ఉదయ బాబు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుంటూరు రూరల్ ఎస్పీ గారి ఆదేశాల మేరకు సంక్రాంతి పండుగ సందర్భముగా ఎక్కడ కూడా కోడి పందాలు మరియు పేకాట/జూదం వంటి ఆడిన వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని చట్ట వ్యతిరేక కార్యకలాపాలు జరుగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు అదేవిధంగాదీనిలో భాగముగా మంగళవారం తమకు రాబడిన విశ్వసనీయ సమాచారం మేరకు చిలకలూరిపేట టౌన్ పోలీస్ స్టేషన్ సి ఎ మరియు నకరికల్లు ఎస్సైలు తమ పోలీస్ స్టేషన్ పరిధలలో కోడి పందాలలో కోళ్లకు కట్టే కత్తులు తయారు చేస్తున్న వ్యక్తులను అదుపులోకి తీసుకునివారి వద్ద తయారు చేయబడి,వాడకానికి సిద్ధముగా ఉన్న షుమారు 150 కోడి కత్తులను చిలకలూరిపేట టౌన్ సీఐ మరియు షుమారు 350 కోడి కత్తులను నకరికల్లు ఎస్సై స్వాధీనం చేసుకుని,వాటిని సీజ్ చేయడం జరిగినది. నకరికల్లు ఎస్ఐ పి ఉదయ బాబు తెలిపారు

## సీపీఎస్ రద్దుకై ఎమ్మెల్సీ అభ్యర్థులు కృషి చేయాలి




**నందిగామ, జనవరి12 ప్రజాపాలన :** ఎపి సిపిఎస్ ఇఎ క్రిష్ణా జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కోంద్రు శ్యాంబాబు ఎమ్మెల్సీ పోటీ అభ్యర్థి పరిచయ కార్యక్రమంలో మాట్లాడుతూ సిపిఎస్ రద్దు ప్రధాన అజెండాతో ముందుకు వెళ్ళాలని, రెండు జిల్లాల ఉద్యోగులందరూ పీ ఆర్టీ యూ బలపరిచిన టి కల్పలత ( ఎమ్మెల్సీ కృష్ణా గుంటూరు టీచర్స్ అభ్యర్థి)విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## నేటి యువత ఆధ్వర్యంలో వివేకానంద జయంతి



**నకరికల్లు, ప్రజాపాలన :** మండల కేంద్రమైన నకరికల్లులో నేటి యువత ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 158వ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సింగ్ పాడు కాశీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర దేవస్థానం మాజీ సెక్రటరీ కాళంగి నాగేశ్వర రావు మాట్లాడుతూ భారతదేశాన్ని జ గృహము చేయడమే కాకుండా అమెరికా ఇంగ్లాండ్‌లో యోగ వేదాంత శాస్త్రములను తన ఉపన్యాసములు ద్వారా వాదనల ద్వారా పరిచయం చేసిన ఖ్యాతి అతడికి ఉంది అని ఆయన గురువు కోరిక మేరకు అమెరికా వెళ్లి అక్కడ హిందూ మతం ప్రశస్తం గురించి ఎన్నో ఉపన్యాసాలు చేశారని భారతదేశాన్ని ప్రేమించి భారత దేశం మళ్లీ తన ప్రాచీన ఔన్నత్యాన్ని పొందాలని ఆశించిన వారిలో ముఖ్యులు స్వామి వివేకానంద నా అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో జవాజి వెంకటసుబ్బయ్య జూలకంటి సుబ్బారావు కోటపాటి వీరాంజనేయులు చల్లా శ్రీనివాస రావు చట్టు బుజ్జి డాక్టర్ శివ డి సుభాని గదే కుమారి నాగేశ్వరరావు బాబు నాగూర్ పాల్గొన్నారు.

## గన్నవరం చేరుకున్న 'కోవిషీల్డ్'




**విజయవాడ, జనవరి 12 (ప్రజాపాలన) :** తొలిదశ కరోనా వైరస్ వ్యాక్సిన్ పంపిణీలో భాగంగా కోవిషీల్డ్ టీకా డోసులు గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్నాయి. 40 బాక్సుల్లో 4,96,680 వ్యాక్సిన్ డోస్‌లు రాష్ట్రానికి చేరు కున్నాయి. పుణె నుంచి ప్రత్యేక విమానంలో వచ్చిన కోవిడ్ వ్యాక్సిన్ డోస్‌లను ఎయిర్‌పోర్ట్ కార్గో నుంచి ప్రత్యేక వాహనాల్లో.. గన్నవరంలోని టీకా నిల్వ కేంద్రానికి తరలించనున్నారు. అన్ని జిల్లాలకు కోవిడ్ వ్యాక్సిన్ తరలించనున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఇంతియాజ్, వైద్యారోగ్యశాఖ జేడీ శ్రీహరి ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈనెల 16 నుంచి ఏపీలో వ్యాక్సినేషన్ ప్రారంభం కానుండగా.. తొలిదశలో 3.87 లక్షల మంది వైద్య సిబ్బందికి కోవిషీల్డ్ వ్యాక్సిన్‌ను ఇవ్వనున్నారు.

## కోఆపరేటివ్ బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్ తొమ్మిదవ రాష్ట్ర మహాసభ




**విజయవాడ, ప్రజాపాలన :** నాడు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ రాజశేఖర్ రెడ్డి సహకార రంగానికి జవ సత్యాలు ఇస్తే నేడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రెండడుగులు ముందుకు సహకార రంగానికి బలోపేతం చేయడానికి అకుంఠిత దీక్ష తో పనిచేస్తున్నారని వైస్సార్ టి యు సి రాష్ట్ర అధ్యక్షులు పూనూరు గౌతమ్ రెడ్డి తెలియజేశారు. ఆదివారం ఆంధ్రప్రదేశ్ కోఆపరేటివ్ బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్ తొమ్మిదవ రాష్ట్ర మహాసభలు విజయవాడ బెంజ్ సర్కిల్ వద్ద కె మోహన్ రాజు వేదిక ఫంక్షన్ హాల్ ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆప్కాబ్ మేనేజింగ్ డైరెక్టర్ ఆర్ శ్రీనాథ్ రెడ్డి పాల్గొని, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులకు ఏ సమస్యలు లేకుండా పనిచేసే వాతావరణం కల్పించినప్పుడే బ్యాంకులు అభివృద్ధి చెందుతుందని బ్యాంకుల నుండి రైతాంగానికి అధికంగా రుణ వితరణ చేసి ఇతర బ్యాంకులుకు ధీటుగా పనిచేయాలని అప్పుడే సహకార రంగం అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు . అనంతరం ప్రధాన కార్యదర్శి బిహెచ్ శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ సహకార బ్యాంకు ఉద్యోగులకు ఐబిఎ స్కేలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అసోసియేషన్ అధ్యక్షులు టి. వెంకట సుబ్బా రెడ్డి మాట్లాడుతూ వైయస్సార్ టి యు సి అనుబంధ సంఘముగా ఎపిసిబిఈఎ రాష్ట్రంలో అతిపెద్ద డిసిసిబిల ఉద్యోగ సంఘముగా బలపడింది. ఉద్యోగ సమస్యల పరిష్కారంలో రాజీలేని పోరాటం చేస్తుందని హామీ ఇచ్చారు. కన్వీనర్ కె. బాలాజీ ప్రసాద్ మాట్లాడుతూ డిసిసిబిలలో చీఫ్ మేనేజర్ పోస్టులను ప్రవేశపెట్టాలని అమలోత్పవనాథన్ కమిటీ సిఫారసులు అమలు పరచాలని డిమాండ్ చేశారు. కార్యనిర్వాహణ అధ్యక్షులు సి. త్రినాద్ రెడ్డి మాట్లాడుతూ సహకార వ్యవస్థలో రెండంచెల విధానాన్ని ప్రవేశపెట్టాలని కోరారు. అనంతరం అసోసియేషన్ నూతన కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వైజాగ్ డిసీసీబి ,సీఈఓ డివియస్ వర్మ, ప్రకాశం డిసీసీబి చైర్మన్ మాదాసి పెద వెంకయ్య ,జిల్లా బ్యాంక్ చైర్మన్ రాతంశెట్టి రామాంజనేయులు , అన్ని జిల్లాల ఉద్యోగస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్త హంగులతో విజయవాడలో జోయ్ అలుక్కాస్




**విజయవాడ, ప్రజాపాలన :** ఈ కొత్త సంవత్సరం, కొత్త హంగులతో విజయవాడలో జోయాలుక్కాస్ షోరూం పునః ప్రారంభంతో తన పోషకులకు సరికొత్త ఆఫరింగ్ తో ముందుకు వచ్చింది. కస్టమర్ అనుభవం పెంచడానికి షోరూం అధునికరించబడి మరింత స్థలం మరియు మెరుగైన సదుపాయాలతో విస్తరించబడింది. పునః ప్రారంభోత్సవ సందర్భంగా , జోయాలుక్కాస్ గ్రూప్ ఎండీ , ఛైర్మన్ జాయ్ అలుక్కాస్ మాట్లాడుతూ విజయవాడలోని మా వినియేగదారులు ఈ కొత్త సంవత్సరంలో నవీకరించబడిన షోరూం ప్రారంభించడం సంతోషంగా ఉందని ఈ పునః ప్రారంభోత్సవం మకర సంక్రాంతి పండగ సంబరంతో కలిసి రావడం మరింత సంతోషంగా ఉందని నవీకరించబడిన షోరూంని సందర్శించి సరికొత్త మకర సంక్రాంతి కలక్షన్స్ మరియు మా షోరూంలోని ప్రత్యేకమైన ఆఫర్లని అన్వేషించవలసిందిగా మా వినియేగదారులందర్నీ ఆహ్వానిస్తున్నామని అధునీకరించబడిన షోరూం మరిన్ని ఎక్కువ కలక్షన్స్ మరియు డిజైన్లని ప్రదర్శిస్తుందని తెలిపారు.ప్రతీ కొనుగోలు పై కస్టమర్లు గ్యారంటీ బహుమతిని పొందే తమ మకర సంక్రాంతి ఆఫర్ ని జోయాలుక్కాస్ ప్రకటించిందన్నారు.ఈ కార్యక్రమంలో రమేష్ కృష్ణన్ , రిటైల్ మేనేజర్ ఫ్రాన్సిస్ పిడి , డిజిఎం సుధాకర్ చౌదరి మోహన్ స్పిన్ టెక్స్ ఇండియా లిమిటెడ్ ఎండి పద్మిని,విజయవాడ షోరూం మేనేజర్ అంతో థామస్ షోరూం సిబ్బంది పాల్గొన్నారు.

## వేప మందులతో బహుళ ప్రయోజనాలు



**పొన్నూరు, ప్రజాపాలన :** వేప సంబంధిత మందులు పిచికారీ చేయడం ద్వారా పొలంలో అన్ని విధాలా సస్యరక్షణ పొందవచ్చని జిల్లా వ్యవసాయ సంచాలకులు శివకుమారి సూచించారు. పొన్నూరు మండలంలోని ములుకుదురు గ్రామంలో మంగళవారం నిర్వహించిన పొలంబడి కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. గ్రామ పరిధిలోని అపరాలు పంటలను శివకుమారి తో పాటు వ్యవసాయ శాస్త్రవేత్తలు నగేష్,శారద,పొన్నూరు వ్యవసాయ సహాయ సంచాలకులు సి హెచ్.తిరుమలాదేవి, మండల వ్యవసాయ అధికారి బి.ఆడంబాబు పరిశీలించారు. అపరాలు పంట రక్షణ, అధిక దిగుబడులు సాధనలో రైతులు అనుసరించాల్సిన విధి విధానాలు వివరించారు. కొన్ని మెళుకువ లు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో ఏ ఇ ఓ సురేష్, వి ఏ ఏ సుబ్బారావు, యమునా,తేజస్విని, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో కేంద్ర మంత్రికి గాయాలు.. భార్య మృతి

**బెంగళూరు జనవరి 12, (ప్రజాపాలన) :** కేంద్ర రక్షణ శాఖ సహాయ మంత్రి శ్రీపాద నాయక్ కారు ప్రమాదంలో చిక్కుకున్నారు. ఈ ప్రమాదంలో ఆయన భార్య విజయ, వ్యక్తిగత సహాయకుడు దీపక్ దుబే మరణించారు. ఆయనకు కూడా తీవ్ర గాయాలయ్యాయి. కర్నాటకలోని ఉత్తర కన్నడ జిల్లా తాలూకా అంకోలా గ్రామంలో సోమవారం రాత్రి ఈ ప్రమాదం జరిగింది. గోకర్ణ నుంచి ఎల్లాపూర్కు కారులో వెళుతున్న నాయక్ దంపతులు అంకోలా గ్రామం సమీపంలోకి వచ్చేసరికి ఈ ప్రమాదం సంభవించింది. వెంటనే స్థానికులు వారిని దగ్గరలోని ఆసుపత్రికి తరలించారు. మంత్రికి గోవా లోని బంబోలిన్ ఆసుపత్రికి తీసుకువెళ్లారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసుకున్నారు. దర్యాప్తు ప్రారంభించారు. మంత్రి ప్రయాణిస్తున్న టోయాటో ఇన్నోవా కారు వేగంగా వస్తూ అదుపు తప్పింది. రోడ్డు పక్కన వున్న చెట్టును ఢీకొని పల్టీ కొడుతూ గోతిలో పడిందని సమాచారం. ఘటన సమయంలో కారులో వున్న మంత్రి అంగరక్షకుడు, అయన స్నేహితుడు, కారు డ్రైవర్ కు స్వల్ప గాయాలయ్యాయి. వారికి స్థానికంగా చికిత్స అందించారు.

## గిరిపుత్రులకు తీరని కష్టాలు

### రోగులకు డోలీలే శరణ్యం



**విశాఖపట్నం జనవరి 12, (ప్రజాపాలన) :** ఎన్ని ప్రభుత్వాలు మారినా వారి బతుకులు మాత్రం మారడం లేదు. వారి కష్టాలు తీరడం లేదు. వారే విశాఖ మన్యంలో ఉండే ప్రజలు. మన్యంలోకి ఎలాంటి రవాణా సదుపాయం లేకపోవడంతో ఎవరు అస్వస్థతకు గురైన ఒకరికి ఒకరు సహాయం చేసుకుంటూ డోలీలో ఆస్పత్రులకు వెళ్లాల్సిందే. తాజాగా, అలాంటి ఘటనే మరోసారి వెలుగుచూసింది. విశాఖ ఏజెన్సీ ప్రాంతంలోని జీ మాడుగుల మండలం సరిహద్దు తల్లాబులో రాములమ్మ అనే నిండు గర్భిణికి శనివారం ఉదయం పురిటి నొప్పులు వచ్చాయి. దీంతో ఆమెను ఆస్పత్రికి తీసుకెళ్లడానికి స్థానికులు డోలీనే అనుసరించారు.కొండల మధ్య సుమారు 10 కిలోమీటర్ల మేర డోలీలో మోసుకుని మద్ది గరువు రహదారి మార్గానికి చేరుకున్నారు. అయితే, రహదారి వద్దకు సమయానికి అంబులెన్స్ కూడా రాకపోవడంతో పోలీసులకు సమాచారం అందించారు.స్పందించిన సీఐ దేవుడు బాబు, ఎస్సై ఉపేంద్రలు హుటాహుటిన అంబులెన్స్ పంపించారు. అనంతరం గర్భిణీని ఆస్పత్రికి తీసుకెళ్లారు. ప్రస్తుతం ఆమెకు ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు. మారుమూల గ్రామాల్లో రహదారులు లేకపోవడం వల్లే ఇటువంటి పరిస్థితులు తమకు తప్పడం లేదని గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వమే తమ సమస్యలను తీర్చాలని కోరుతున్నారు.

## వ్యాక్సినేషన్‌కు సిద్ధం

### - కలెక్టర్ ఇంతియాజ్

**విజయవాడ జనవరి 12 (ప్రజాపాలన) :** రాష్ట్ర వ్యాప్తంగా 35 లక్షల కోవిడ్ వ్యాక్సిన్ డోసులు నిల్వ సామర్థ్యం గల సెంటర్ ను గన్నవరంలో ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఏ.ఎండి.ఇంతియాజ్ చెప్పారు. గన్నవరంలో ఆదివారం ఏర్పాటు చేసిన రాష్ట్ర స్థాయి వ్యాధి నిరోధక టీకాల నిల్వల కేంద్రంలో ఏర్పాట్ల ను కలెక్టర్ ఇంతియాజ్ పరిశీలించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కోవిడ్ వ్యాక్సినేషన్ ప్రక్రియకు ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయన్నారు . హైదరాబాదు , చెన్నై నుంచి విమానంలో గన్నవరం విమానాశ్రయానికి కోవిడ్ వ్యాక్సిన్ రవాణా కాబడుతుందని , గన్నవరం సెంటర్ నుంచి 4 ప్రాంతీయ కేంద్రాలకు వ్యాక్సిన్ రవాణా జరుగుతుందన్నారు . ఇందులో భాగంగా కర్నూలు , కడప , గుంటూరు , విశాఖలో ప్రాంతీయ వ్యాక్సిన్ స్టోరేట్ పాయింట్లు ఏర్పాటయ్యాయన్నారు . రాష్ట్రంలో అన్ని జిల్లాలకు వ్యాక్సిన్ రవాణాకు 19 ప్రత్యేక వాహనాలు సిద్ధంగా ఉన్నాయన్నారు . ప్రతి వాహనంలో 2-8 డిగ్రీల ఉష్ణోగ్రత మధ్యలో వ్యాక్సిన్ భద్రపరచేందుకు ఏర్పాట్లు చేశారన్నారు . గన్నవరం రాష్ట్రస్థాయి వ్యాక్సిన్ స్టోరేజ్ పాయింట్ లో 3 వాకిన్ కూలర్స్ , 3 వ్యాక్సిన్ ఫ్రీజర్లు అందుబాటులో ఉన్నాయన్నారు . వీటికి అదనంగా మరో వాకిన్ కూలర్ వ్యాక్సిన్ ఫ్రీజరు వీటిల్లో మైనెస్ 14 డిగ్రీలో వ్యాక్సిన్ భద్రపరచేందుకు అదేవిధంగా 2-8 డిగ్రీల మధ్యలో వ్యాక్సిన్ భద్రపరచేందుకు ఏర్పాట్లు చేశారన్నారు . ప్రతి జిల్లాలో కూడా 100 నుంచి 150 కోల్డ్ చైన్ పాయింట్స్ ఏర్పాటయ్యాయన్నారు . కృష్ణాజిల్లాకు సంబంధించి 3.5 లక్షల కోవిడ్ వ్యాక్సిన్ డోసుల నిల్వ సామర్థ్యం చేసుకొనేందుకు మచిలీపట్నంలో జిల్లా స్టోర్స్ అందుబాటులో ఉందన్నారు . అక్కడ నుంచి 145 కోల్డ్ చైన్ సెంటర్లు ఏర్పాటు చేసుకోవడం జరిగిందని అక్కడకు 6,525 లీటర్లు వ్యాక్సిన్ రవాణా చేయడం జరుగుతుందని , ఒక్కొక్క లీటరుకు 200 డోసులు పరిమాణం ఉంటుందన్నారు . కరోనా వ్యాక్సిన్ రవాణా స్టోరేజ్ కు ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు . వ్యాక్సిన్ రవాణా , పంపిణీకి సంబంధించి ఎక్కడికక్కడ సీసీ కెమెరాలు , సిబ్బందిని కూడా ఏర్పాటు చేశామన్నారు . వ్యాక్సిన్ పంపిణీ ఈ నెల 16 నుంచి ప్రారంభం కానున్నదని భావిస్తున్నామని అందుకు తగిన ఏర్పాట్లు చేశామన్నారు . ఇందుకు 30 సెషన్స్ సైట్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు . తొలివిడతలో జిల్లాలో హెల్త్ కేర్ వర్కర్లకు వ్యాక్సిన్ డోసులు అందించడం జరుగుతుందన్నారు . అనంతరం ఫ్రెంట్ లైన్ వర్కర్స్ అయిన పోలీస్ , పారిశుద్ధ్య సిబ్బంది తదుపరి రెవెన్యూ లోని ఫ్రెంట్ లైన్ వర్కర్లకు అక్కడ నుంచి ఆ తదుపరి 50 సంవత్సరాలు పైబడిన దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి అందించడం జరుగుతుందన్నారు . వ్యాక్సిన్ వేయడం ప్రారంభించిన రోజు నుంచి ఆయా కేంద్రాలకు వ్యాక్సిన్ సరఫరా చేసేందుకు అవసరమైన ఐస్ ప్యాక్స్ , కోల్డ్ బాక్స్ లు సిద్ధం చేసుకోవడం జరుగుతుందన్నారు .

# మరో వివాదంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ

**న్యూఢిల్లీ, జనవరి 12 (ప్రజాపాలన) :** కరోనా మహమ్మారిపై ముందస్తు అప్రమత్తత, ప్రపంచదేశాలను జాగృతం చేయాల్సిన విషయంలో ఫెయిలయిందంటూ ఇప్పటికే అనేక విమర్శలు, ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రపంచ ఆరోగ్య సంస్థ తాజాగా మరో వివాదానికి తెరలేపింది. ఏకంగా భారత పటాన్ని వక్రీకరించడం ద్వారా మరో భారీ వివాదాన్ని రేపుతోంది. డబ్ల్యూహెచ్‌వో తన వెబ్‌సైట్‌లో ప్రచురించిన మ్యాప్‌లో జమ్మూకాశ్మీర్, లడఖ్ ప్రాంతాలను భారత్ నుంచి వేరుగా చూపిస్తూ.. వేరు వేరు రంగుల్లో ప్రచురించింది. కొత్తగా ఏర్పడిన ఈ రెండు కేంద్ర పాలిత ప్రాంతాలు బుడిద రంగులో ఉన్నాయి. మిగతా ఇండియా మ్యాప్ నేవీ బ్లూ రంగులో కనిపిస్తోంది. మరో వివాదాస్పద సరిహద్దు ప్రాంతమైన అక్సాయ్ చిన్‌ను నీలి చారలతో బూడిద రంగులో చైనాలో భాగంగా కనిపిస్తున్నట్టుగా ఉంది. కరోనా కేసులను పేర్కొనే డాష్‌బోర్డు నేపథ్యంలో ఇటీవల ఈ మ్యాప్‌ను ప్రచురించింది. దీనిన లండన్‌కు చెందిన దీపక్ అనే వ్యక్తి సోషల్ మీడియాలో గుర్తించాడు. దీనిపై భారతీయులతో పాటు ఇతర దేశాల్లో ఉన్న ఎన్‌ఆర్‌ఐలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసినప్పటికీ.. డబ్ల్యూహెచ్‌వో మ్యాప్‌ను మార్చలేదు. ఐక్యరాజ్య సమితి మార్గదర్శకాలను పాటిస్తూ ప్రచురించామని పేర్కొనడం గమనార్హం.కాగా, డబ్ల్యూహెచ్‌వో తీరుపై భారత ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. భారత సార్వభౌమత్వాన్ని విస్మరిస్తూ పటాన్ని ప్రచురించటం పట్ల నిరసన తెలుపుతూ.. లండన్‌లో ఎన్‌ఆర్‌ఐ సంఘాలు ఆందోళనలు చేశాయి. కరోనా సంక్షోభంలో ఇతర దేశాలకు తన వంతు సాయం అందిస్తున్న భారత్‌ను అభినందించాల్సింది పోయి ఈ విధంగా డబ్ల్యూహెచ్‌వో ప్రవర్తించడం అనైతికమనీ, అంతర్జాతీయ సంస్థగా ఉండే హక్కును కోల్పోయిందని విమర్శలు గుప్పిస్తున్నారు. డబ్ల్యూహెచ్‌వో వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు. కాగా, ఇటీవల ట్విట్టర్ సైతం భారత మ్యాప్ విషయంలో ఇలాంటి తప్పిదమే చేస్తే.. ప్రభుత్వం గట్టి హెచ్చరికలు చేసిన సంగతి తెలిసిందే. అయితే, డబ్ల్యూహెచ్‌వో ఇలా చేయడం వెనుక చైనా హస్తం కూడా ఉండి ఉంటుందని ఆరోపణలు సైతం వస్తున్నాయి.

## 100 రోజుల్లో తమిళ ఎన్నికలు

**చెన్నై, జనవరి 12 (ప్రజాపాలన) :** తమిళనాడు ఎన్నికలను నిర్వహించేందుకు ఎన్నికల కమిషన్ సిద్ధమవుతోంది. ఈ మేరకు అధికారులు సమావేశమై ఎన్నికలపై చర్చించినట్లు తెలిసింది. తమిళనాడు శాసన సభకు రానున్న మే 24వ తేదీతో గడువు ముగియనుంది. ఈలోపే ఎన్నికలను నిర్వహించాల్సి ఉంది. అయితే ఏప్రిల్ నెల ఆరంభంలోనే తమిళనాడు ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల కమిషన్ సమాయత్తమవుతోంది.వచ్చే ఏడాది మొత్తం ఐదు రాష్ట్రాలకు ఎన్నికలు జరగనున్నాయి. పశ్చిమబెంగాల్, కేరళ, అసోం, తమిళనాడు, పుదుచ్చేరి రాష్ట్రాలకు ఎన్నికలను నిర్వహించాల్సి ఉంది. అయితే తొలి దశ పోలింగ్‌ను ఏప్రిల్ 7వ తేదీన నిర్వహించాలని ఎన్నికల కమిషన్ నిర్ణయించినట్లు తెలుస్తోంది. అదే రోజు పుదుచ్చేరి ఎన్నికలను కూడా నిర్వహించనున్నారు. దీంతో ఒక తమిళనాడు, పుదుచ్చేరి ఎన్నికలకు కేవలం వంద రోజుల సమయం మాత్రమే ఉంది. వచ్చే నెలలో ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసే అవకాశముంది. ఇప్పటికే తమిళనాడులో అన్ని పార్టీలు ఎన్నికలకు సమాయత్తమయ్యాయి. కూటములను కూడా ఏర్పరచుకున్నాయి. ప్రధాన పార్టీలైన డీఎంకే, అన్నాడీఎంకేలు ఇప్పటికే ప్రచారాన్ని ప్రారంభించాయి. డీఎంకే అయితే అనధికారికంగా అభ్యర్థులను కూడా కొన్ని చోట్ల నిర్ణయించింది. వారిని ప్రచారం చేసుకోవాల్సిందిగా స్టాలిన్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశారు. మరోవైపు అన్నాడీఎంకే, బీజేపీ కూటమి కూడా ఎన్నికలకు సమాయత్తమయింది. పళనిస్వామి ప్రచారాన్ని ప్రారంభించారు. పదేళ్లు అధికారంలో ఉండటంతో ఈసారి గెలుపుపై అనుమానాలుండటంతో కొంత ముందుగానే అభ్యర్థులను ప్రకటించాలని అన్నాడీఎంకే భావిస్తుంది. మక్కల్ నీది మయ్యమ్ అధినేత కమల్ హాసన్ సయితం ప్రచారాన్ని ప్రారంభించారు. మొత్తం మీద తమిళనాడు ఎన్నికలకు ఇంకా వంద రోజుల సమయం మాత్రమే మిగిలి ఉండటంతో పొత్తులు, ఎత్తులు, సీట్ల పంపకాలపై అన్ని పార్టీలు కసరత్తులు ప్రారంభించాయి

## కన్నడ రాజకీయం రంగులు..

**బెంగళూర్, జనవరి 12(ప్రజాపాలన) :** కర్ణాటక రాజకీయాలు విచిత్రంగా ఉన్నాయి. బలమైన రెండు జాతీయ పార్టీల మధ్య ప్రాంతీయ పార్టీ నలిగిపోతుంది. జాతీయ పార్టీల మైండ్ గేమ్ కు జనతాదళ్ ఎస్ పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. నిన్న మొన్నటి వరకూ జేడీఎస్ ను బీజేపీలో విలీనం చేస్తారన్న ప్రచారం జరిగింది. దీనిపై కుమారస్వామి ఖండించారు. ఎట్టిపరిస్థితుల్లో జరగదని, తాము అన్ని స్థానాలకు వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తామని చెప్పారు. దేవగౌడ సయితం దీనిపై చిర్రుబుర్రులాడారు.విలీనం అంశం మరుగున పడుతున్న సమయంలో మరోకొత్త ప్రచారం ఊపందుకోవడంతో కుమారస్వామికి ఊపిరి ఆడటం లేదు. కొత్తగా జనతాదళ్ ఎస్ బీజేపీకి మిత్రపక్షంగా మారుతుందన్న ప్రచారం బాగా జరుగుతుంది. దీని ప్రకారం జాతీయ, రాష్ట్ర స్థాయిలో బీజేపీకి జేడీఎస్ మిత్రపక్షంగా ఉంటుంది. దీనికి ప్రతిగా కుమారస్వామికి కేంద్ర మంత్రి పదవి ఇవ్వనున్నారు. ఈ అవగాహన ఇప్పటికే రెండు పార్టీల మధ్య కుదిరినట్లు వదంతులు బాగా వ్యాపించాయి.

అయితే కుమారస్వామి మరోసారి దీనిని ఖండించారు. తాను కేంద్ర మంత్రిగా ఎందుకు వెళతానని ప్రశ్నించారు. జేడీఎస్ బీజేపీ, కాంగ్రెస్ లకు సమానదూరంగానే వ్యవహరిస్తుందని చెప్పుకొచ్చారు. అయినా ఈ ప్రచారం మాత్రం ఆగడం లేదు. జేడీఎస్ నుంచి ఎమ్మెల్యేలను బీజేపీ తీసుకోకుండా ఉండేందుకు మిత్రపక్షంగా వ్యవహరించాలని కుమారస్వామి నిర్ణయించారని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇటీవల కాలంలో దాదాపు 12 మంది జేడీఎస్ ఎమ్మెల్యేలు బీజేపీలో చేరుతారన్న ప్రచారంపైనే కుమారస్వామి బీజేపీకి మిత్రపక్షంగా వ్యవహరించాలని భావిస్తున్నారని చెబుతున్నారు. యడ్యూరప్పకు కూడా ఇప్పుడు జేడీఎస్ మద్దతు అవసరం అని అంటున్నారు. కేంద్ర నాయకత్వం తనపై కొంత అసంతృప్తిగా ఉండటంతో తన సీటును కాపాడుకునేందుకైనా జేడీఎస్ తో చేతులు కలపాలని యడ్యూరప్ప భావిస్తున్నారు. మొత్తం మీద కుమారస్వామి తనకు తెలియకుండానే బలయిపోతున్నారన్న వ్యాఖ్యలు విన్పిస్తున్నాయి.

## డోలాయామానంలో ట్రంప్ భవితవ్యం

**న్యూఢిల్లీ, జనవరి 12 (ప్రజాపాలన) :** ట్రంప్‌ను మామూలుగా టార్గెట్ చెయ్యట్లేదు. అగ్రరాజ్యంలో ఆయనకు పొలిటికల్ కెరీరే లేకుండా చెయ్యాలని డిసైడ్ అయ్యారు డెమొక్రాట్స్. పర్మనెంట్‌గా ఆయన్ని ఇంటికే పరిమితం చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ట్రంప్ భవిష్యత్‌లో మళ్లీ అధ్యక్ష పదవికి పోటీ చేయకుండా, మరే పదవిలో అడుగుపెట్టకుండా నిషేధం విధించేందుకు? ఉచ్చు బిగిస్తున్నారు డెమొక్రాట్లు.అమెరికాలో ప్రస్తుతం కొత్త అధ్యక్షుడి ప్రమాణ స్వీకారానికి సంబంధించిన టాక్ నడవాలి.. కానీ ఇప్పుడు అక్కడంతా ట్రంప్ గురించే మాట్లాడుకుంటున్నారు. అందుకు ట్రంప్ స్టేట్‌మెంట్సే కారణం. కొత్త అధ్యక్షుడు బైడెన్ ప్రమాణ స్వీకారానికి నేను రాను అని డైరెక్ట్ గా చెప్పేశారు ట్రంప్. అమెరికా చరిత్రలో గత 152 ఏళ్లలో ఇలా జరగడం ఇదే తొలిసారి. గతంలో కొందరు అధ్యక్షులు రాకుండా కొత్త అధ్యక్షుడి ప్రమాణ స్వీకారానికి రాకుండా ఉన్నారుగానీ.. రానని ముందే చెప్పిన తీరు మాత్రం 1869 తర్వాత మళ్లీ ఇప్పుడే జరిగింది. ట్రంప్ స్టేట్‌మెంట్స్, క్యాపిటల్ భవనంపై దాడి నేపథ్యంలో రివేంజ్ తీర్చుకోవాలనుకుంటున్నారు డెమొక్రాట్లు. అందుకే ట్రంప్‌ను పదవీ నుంచి తొలగించేందుకు ప్లాన్ వేస్తున్నారు.

జనవరి 20 వరకూ కూడా ఆయన్ని పదవిలో ఉంచకుండా ముందుగానే ఇంటికి పంపాలనుకుంటున్నారు. భవిష్యత్తు లో ట్రంప్ అధ్యక్ష పదవికి కూడా పోటీ చేయకుండా చేయాలనుకుంటున్నారు డెమొక్రాట్లు. ట్రంప్‌కు మరోసారి పోటీ చేసేందుకు అవకాశం ఉంది. కానీ 2024లో ఆయన అసలు బరిలో దిగకుండా చేసేందుకు వ్యూహాలు రచిస్తున్నారు డెమొక్రాట్లు. ట్రంప్‌పై అభిశంసన తీర్మానం చేసి గానీ, లేదా 25వ రాజ్యాంగ సవరణను ఉపయోగించి గానీ పదవి నుంచి సాగనంపాలనుకుంటున్నారు. ట్రంప్‌ను జనవరి 20కి ముందే పదవిలో నుంచి దించాలంటే కాస్త కష్టమే. కానీ భవిష్యత్‌లో ట్రంప్ అధ్యక్ష పదవికి పోటీ చేయకుండా నిషేధించే తీర్మానాన్ని సెనెట్ ఆమోదించే అవకాశాలు ఉన్నాయి. ఈ తీర్మానం నెగ్గటానికి సాధారణ మెజార్టీ చాలు. ట్రంప్ అధికారంలో ఉన్నప్పుడు అభిశంసన ప్రక్రియ మొదలెట్టి? బైడెన్ అధ్యక్షుడయ్యాక దాన్ని కొనసాగించొచ్చు. అప్పుడు సెనేట్ లోనూ డెమొక్రాట్లకు బలం పెరుగుతుంది. దీంతో అభిశంసన నెగ్గటానికి అవకాశాలుంటాయి. అలా ట్రంప్ భవిష్యత్‌లో మళ్లీ అధ్యక్ష పదవికి పోటీ చేయకుండా, మరే పదవిలో అడుగుపెట్టకుండా నిషేధం విధించేందుకు? ఉచ్చు బిగిస్తున్నారు డెమొక్రాట్లు.

## దుర్గమ్మను దర్శించుకున్న బండారు దత్తాత్రేయ

**విజయవాడ జనవరి 12(ప్రజాపాలన) :** ఇంద్రకీలాద్రిపై వెలసిన కనకదుర్గమ్మ అమ్మవారిని హిమాచల్ ప్రదేశ్ గవర్నర్ బండారు దత్తాత్రేయ మంగళవారం ఉదయం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గవర్నర్ రావడంతో అయనకు ఆలయ అధికారులు మేళతాళాలతో పూర్ణకుంభ స్వాగతం పలికారు. అమ్మవారి దర్శనం అనంతరం అధికారులు పండితులచేత వేద ఆశీర్వచనం అందించారు. మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్, ఇతర మంత్రులు గవర్నర్ బండారు దత్తాత్రేయకు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ అమ్మవారిని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. తెలుగు వారికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. గవర్నర్ అయిన తర్వాత ఆయన మొదటి సారిగా అమ్మవారిని దర్శించుకున్నారు. కోవిడ్ కారణంగా ఎంతోమంది చాలా ఇబ్బందులకు గురయ్యారని, తెలుగు రాష్ట్రాల్లో కో వ్యాక్సిన్ టీకా రావడం సంతోషంగా ఉందన్నారు. వివేకానందుని స్ఫూర్తితో యువత ముందుకు వెళ్లాలని బండారు దత్తాత్రేయ పిలుపు ఇచ్చారు.

# ఫ్యాన్ పార్టీకి చిక్కులు తప్పవా?

**విజయనగరం, జనవరి 12, (ప్రజాపాలన) :** విజయనగరం రాజావారుగా పూసపాటి అశోక్ గజపతిరాజుకు పేరుంది. ఆయన తండ్రి, తాత ముత్తాతలు మొత్తం విజయనగరం విశాఖ నగరాలను కలిపి పాలించారని చరిత్ర చెబుతోంది. ఈ రెండు జిల్లాల్లో ఏ ప్రాంతం చూసిన రాజుల కాలం నాటి ఆనవాళ్ళు ఉంటాయి. వేల ఎకరాల భూములను వారు దారాధత్తం చేశారు. పేదల కోసం నిలిచారు. సేవా భావంతో పనిచేశారు. పూసపాటి రాజులు అంటే జనాలకు గౌరవంతో కూడిన భక్తి. వారి మీద గెలిచిన వారు సైతం గట్టిగా ఏనాడూ వారిని దూషించి ఎరుగరు. అటువంటి పూసపాటి రాజుల విషయంలో కొందరు వైసీపీ మంత్రులు చేస్తున్న హాట్ కామెంట్స్ చివరికి ఫ్యాన్ పార్టీకే పెద్ద చిక్కులు తెచ్చిపెట్టేలా ఉన్నాయని అంటున్నారు. విజయనగరం జిల్లాలోని రామతీర్థాలు ఆలయానికి ధర్మకర్తగా అశోక్ గజపతిరాజు ఉన్నారు. ఆయన్ని ఆ పదవి నుంచి హఠాత్తుగా తొలగించారు. దీని మీద మీడియా అడిగిన ప్రశ్నకు దేవాదాయ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ చెప్పిన జవాబు ఆస్థిక జనులతో పాటు పూసపాటి వారిని అభిమానించే విజయనగరం జిల్లా వాసులను కూడా నివ్వేరపోయేలా చేస్తోంది. అశోక్ గజపతిరాజు ని అసభ్య పదజాలంతో మంత్రి దూషించడమే కాకుండా ఆయన వల్లనే శ్రీరాముడి విగ్రహం ధ్వంసం అయింది అని విమర్శించారు. నిజానిజాలు ఎలా ఉన్నా కూడా అశోక్ గజపతిరాజు ఈ పని చేశారు అంటే జనాలు అసలు నమ్మరు. ఎన్నో వేల దేవాలయాలకు పోషకులుగా ఉన్న విజయనగరం పూసపాటి వంశీకుల మీద మంత్రి నోరు పారేసుకోవడం ద్వారా వైసీపీకి చేటు తెస్తున్నాను అన్న సంగతిని కూడా మరచిపోతున్నారు అన్న విమర్శలు వినిపిస్తున్నాయి.ఇప్పటికే ఏ మాత్రం అనుభవం లేని సంచయిత గజపతిరాజుని మాన్సాస్ ట్రస్ట్ చైర్ పర్సన్ ని వైసీపీ చేసి రోజుకొక తలనొప్పిని



తెచ్చుకుంటోంది. మాన్సాస్ ట్రస్ట్ చైర్ పర్సన్ గా సంచయిత అనేక వివాదాస్పద నిర్ణయాలు తీసుకుంటున్నారు. వాటి ఫలితాలు, పర్యవశానాలు మాత్రం వైసీపీ సర్కార్ మీదనే వస్తాయని అంతా అంటున్నారు. వందల ఏళ్ల చరిత్ర కలిగిన విజయనగరం మహారాజా కళాశాలను ప్రైవేట్ పరం చేయడం, ఏకంగా మాన్సాస్ ఆఫీస్ ని రాజుల కోట నుంచి విశాఖకు తరలించడం వంటి సంచయిత నిర్ణయాలు సంచలనమే రేపుతున్నాయి. ఇవన్నీ చిరిగి చేట అయితే రాజకీయంగా వైసీపీ భారీ మూల్యం చెల్లించాల్సి ఉంటుందని అంటున్నారు.ఒక్క జగన్ తప్ప వైసీపీలో అందరూ పెద్ద నోళ్ళు చేస్తారు. గట్టిగా మాట్లాడుతారు. బూతుల మంత్రులు అంటూ జనాలే కొందరికి పేర్లు పెట్టారు. మరి అటువంటి మంత్రులను అదుపు చేయకపోతే అల్టిమేట్ గా జగన్ ఇమేజ్ కే డ్యామేజ్ అవుతుంది అన్న చర్చ అయితే ఉంది. జగన్ కి విజయనగరం జిల్లా అంతా ఒక్కటిగా నిలిచి మొత్తం ఓట్లూ సీట్లూ కట్టబెట్టింది. అటువంటి చోట వచ్చిన జనాదరణను మరింత పటిష్టం చేసుకుని శాశ్వతం చేసుకునే దిశగా అడుగులు వేయాలి. కానీ ఇలా పదే పదే అశోక్ గజపతిరాజు మీద బాణాలు వేసి మహారాజ వంశీకులను అవమానిస్తే అది వైసీపీకి రాజకీయంగా దెబ్బ అవుతుంది అంటున్నారు.

# 2021 ఉగాది ముహూర్తం..?

**విశాఖపట్టణం, జనవరి 12, (ప్రజాపాలన) :** విశాఖకు రాజధాని తరలింపు అన్నది ఒక తెలుగు టీవీ సీరియల్ జీడిపాకంగా అలా కొనసాగుతోంది. 2019 చివరలో ఈ ప్రతిపాదన వచ్చినపుడు ఉన్న ఊపూ హుషార్ ఇపుడు ఎక్కడా ఎవరికీ లేవు. చెప్పాలంటే విశాఖ జనాలు కూడా రాజధాని ఎప్పటికైనా వస్తుందా అన్న డౌట్లు అయితే బాగానే పెట్టేసుకున్నారు. అయితే అక్కడ ఉన్నది జగన్. ఆయన సంకల్పం గట్టిది. అయ్యేవరకూ అసలు ఊరుకోరు. అదే రాజధాని కోరుకునే వారికి ఒక బలమైన ఆశగా మిగిలి ఉంది. 2020లో రాజధాని విశాఖకు షిఫ్ట్ కావడం ఖాయమని అంతా అనుకున్నారు. చూస్తూండగానే 2021 వచ్చేసింది. ఉగాదికి విశాఖ రాజధానికి మధ్య అనుబంధం ఉన్నట్లుంది. అందుకే మరో ఉగాది వేళ రాజధాని తరలింపునకు ముడి పెట్టి వైసీపీ నేతలు ప్రచారం చేస్తున్నారు. 2020 మార్చి 25న ఉగాది వేళ విశాఖకు రాజధాని షిఫ్ట్ చేయాలని జగన్ సర్కార్ భావించింది. అయితే అనుకోని ఉపద్రవంగా కరోనా వైరస్ వచ్చిపడింది. ఆ మీదట అసెంబ్లీలో మూడు రాజధానులు తీర్మానం అయి చట్టంగా చేసినా కూడా కోర్టు వివాదాలతో పుణ్యకాలం గడచిపోయింది. దాంతో ఈ ఏడాది ఏప్రిల్ 13వ తేదీన ఉగాది శుభవేళను ఇపుడు సరికొత్త ముహూర్తంగా ముందుకు తెస్తున్నారు. ఇక రాజధాని విషయంలో కోర్టులో న్యాయపరమైన చిక్కులు ఉన్న సంగతి తెలిసిందే. మూడు రాజధానుల విషయమో హై కోర్టు విచారణ జరుపుతోంది. ఇదిలా ఉంటే హై కోర్టు చీఫ్ జస్టిస్ బదిలీ అయి వెళ్ళడంతో కొత్త సీజే వస్తున్నారు. ఆయన వచ్చి న తరువాత ఈ కేసు విచారణ మళ్లీ జరుగుతుంది అంటున్నారు. ఎలా చూసుకున్నా మరో మూడు నెలల సమయం పడుతుంది అని చెబుతు న్నారు. అందుకే ఉగాది టైం ని వైసీపీ సర్కార్ ముహూర్తంగా రెడీ చేసి పెట్టుకుందని అంటున్నారు. అప్పటికి తీర్పు వస్తుందని కూడా అంచనా వేస్తున్నారు. అదిగో ఇదిగో అంటున్న విశాఖ రాజధాని ఈసారి మాత్రం కచ్చితంగా వస్తుంది అని అంటున్నారు. దీని మీద వైసీపీ మంత్రులు బొత్స సత్యనారాయణ, ధర్మాన కృష్ణ దాస్ అయితే విశాఖకు రాజధాని రావడం ఖాయం. అది కూడా ఉగాది నాటికి అంటూ హింట్ ఇచ్చేస్తున్నారు. ఇక ముఖ్యమంత్రి క్యాంప్ ఆఫీస్ గా పోర్ట్ గెస్ట్ హౌస్ ని రెడీ చేసి ఉంచారని అంటున్నారు. అలాగే మాజీ ముఖ్యమంత్రి రోశయ్య అల్లుడు పైడా క్రిష్ణ ప్రసాద్ కి చెందిన విద్యా సంస్థలను సచివాలయంగా భారీ ఎత్తున మార్పుచేర్పులు చేస్తారని చెబుతున్నారు. ఏప్రిల్ నాటికి రాజధానిని తరలిస్తే కొత్త విద్యా సంవత్సరానికి ఏ విధమైన ఇబ్బందులు ఉండవని కూడా భావిస్తున్నారు. మొత్తానికి చూసుకుంటే విశాఖకు రాజధాని ఈసారి రావడం కచ్చితమని, ముహూర్తం కూడా తిరుగులేనిదని వైసీపీ నేతలు కాస్తా గట్టిగానే చెబుతున్నారు. చూడాలి మరి ఏం జరుగుతుందో.

# ఇరకాటంలో టీడీపీ...

**విజయవాడ, జనవరి 12, (ప్రజాపాలన) :** రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు ఎదురు దెబ్బ తగిలింది. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు పంచాయతీ ఎన్నికల షెడ్యూల్‌ను రద్దు చేసింది. ఏకపక్షంగా నోటిఫికేషన్ ఇచ్చారంటూ ఉద్యోగులు కోర్టుకు వెళ్లగా దాన్ని ఆమోదించిన కోర్టు మొత్తం నోటిఫికేషన్ ను రద్దు చేసింది. పంచాయతీ ఎన్నికలు నిర్వహించడాన్ని స్వాగతించిన టీడీపీ నోటిఫికేషన్ రద్దు తో కాస్త ఇరాకటంలో పడినట్లేన అన్న చర్చ నడుస్తుంది. పంచాయతీ ఎన్నికలు నిర్వహించడాన్ని టిడిపి స్వాగతించింది. కోరోనా ఎలా అడ్డు వస్తుందంటూ నిమ్మగడ్డ నిర్ణయం పై హర్షం వ్యక్తం చేసింది. ప్రభుత్వం భయపడుతుందంటూ సవాళ్లు విసిరింది. అయితే ఇప్పుడు ఎస్ఈసీ నిర్ణయం పై కోర్టు తీర్పుపై టీడీపీ ఏమీ సమాధానం చెప్పలేని పరిస్థితిలో పడిపోయింది. ఎన్నికలను స్వాగతిస్తున్నాం అని చెప్పిన టీడీపీ నేతలు దీని పై సమాధానం ఇవ్వలేని స్థితిలోకి వెళ్లిపోయారు. స్థానిక ఎన్నికల విషయంలో అధికార ప్రతిపక్షాల మధ్య పెద్ద యుద్ధమే జరుగుతుంది. వ్యక్తులు ఆధారంగా వ్యవస్థలు పని చేస్తున్నాయి అంటూ ఇరు వర్గాలు ఆరోపణలు చేసుకున్నారు. ఎన్నికల షెడ్యూల్ విషయంలో నిమ్మగడ్డ దూకుడును టిడిపి స్వాగతించగా.. ప్రభుత్వం, ఉద్యోగులు, అదికారులు అడ్డు చెప్పారు. ఇప్పుడు కోర్టు నోటిఫికేష్ రద్దు చెయ్యడంతో వారి వాదనే కరెక్ట్ అయినట్లు అయ్యింది. సంక్షేమ పథకాలు అమలు కాకుండా నిత్యం నిమ్మగడ్డను అడ్డుపెట్టుకుంటున్నారని వైసీపీ నిత్యం టిడిపి పై ఆరోపణలు చేస్తుంది. తాజా నోటిఫికేష్ వెనుక కూడా చంద్రబాబు హస్తం ఉందంటూ వైసిపి చెప్పుకొస్తోంది. దీంతో ఈ నిర్ణయాన్ని సమర్థిస్తూ వచ్చిన టిడిపి ఇప్పుడు ఇరకాటంలో పడింది. టీడీపీ సంబంధం లేకున్నా నిమ్మగడ్డ చర్యలు రాజకీయంగా కూడా పార్టీకి ఇబ్బందులు సృష్టించాయి. తాజా పరిణమాలతో ఏమీ మాట్లాడలేని స్థితికి టిడిపి వెళ్లిపోయింది. అయితే ఈ మొత్తం గొడవలో బీజేపీ సేఫ్ గానే ఉంది. ఎన్నికలకు సిద్దం అంటూ మాత్రమే బిజెపి ఒక ప్రకటన ఇచ్చి ఊరుకుంది. దీంతో బిజెపి ఎటువంటి ఇబ్బంది లేకుండానే ఈ ఎపిసోడ్ నుంచి బయట పడింది. మొత్తంగా చూసుకుంటే కోర్టు తీర్పుతో ప్రధాన ప్రతిపక్షం కొంత సంకట స్థితిని ఎదుర్కొంటుంది. అధికార పక్షానికి ఈ తీర్పు ఊపు నిచ్చింది.

# నిమ్మగడ్డ న్యాయ పోరాటం..?

**విజయవాడ, జనవరి 12, (ప్రజా పాలన) :** రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నిమ్మగడ్డ రమేష్ కుమార్ మరోసారి న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ ను రద్దు చేస్తూ హైకోర్టు తీర్పు చెప్పడంపై ఆయన రిట్ పిటీషన్ దాఖలు చేశారు. నిమ్మగడ్డ రమేష్ కుమార్ న్యాయపోరాటానికి సిద్ధమయ్యారు. నిమ్మగడ్డ రమేష్ కుమార్ తొలి నుంచి వివాదంగానే ఉన్నారు. ఆయన చర్యలు, వ్యవహార శైలి ఒక పక్షానికి అనుకూలంగానే ఉన్నట్లు స్పష్టంగా కన్పించింది. ఈ వివాదానికి ఇంతటితో ఫుల్ స్టాప్ పెట్టి ఉంటే నిమ్మగడ్డ రమేష్ కుమార్ కు గౌరవం దక్కి ఉండేది. కానీ ఆయన మరోసారి కాలు దువ్వేందుకు సిద్ద మవుతున్నారు. నిజానికి పంచాయతీ ఎన్నికలు జరగాలంటే ప్రభుత్వ సహకారం అవసరం. ప్రభుత్వ ఉద్యోగులు సయితం మద్దతు తెలపాల్సి ఉంటుంది. కానీ ఈ రెండు అంశాల్లో నిమ్మగడ్డ రమేష్ కుమార్ కు సహకారం లేదనే చెప్పాలి. అయినా ఆయన ఎన్నికలను నిర్వహించాలనే ముందుకు వెళుతున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలపై గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును నిమ్మగడ్డ రమేష్ కుమార్ ఈ సందర్భంగా ఉటంకిస్తున్నారు.



ఒకసారి షెడ్యూల్ విడుదలయిన తర్వాత ఎన్నికల ప్రక్రియ ఎక్కడా ఆగలేదన్న విషయాన్ని ఆయన గుర్తు చేస్తున్నారు. అయినా ఈ వివాదం ఇప్పట్లో తేలేది కాదు. డివిజన్ బెంచ్ లో నిమ్మగడ్డ రమేష్ కుమార్ కు సానుకూల తీర్పు వచ్చినా ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయిస్తుంది. అంటే ఎన్నికల ప్రక్రియలో కాలయాపన అనివార్యమన్నది ఖచ్చితం. మరోవైపు ఉద్యోగ సంఘాలు కూడా ఎన్నికలకు సుముఖంగా లేకపోవడంతో వారు కూడా న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తాయి. న్యాయప్రక్రియ ముగిసే నాటికి నిమ్మగడ్డ రమేష్ కుమార్ పదవీ కాలం పూర్తవుతుంది. అయినా నిమ్మగడ్డ రమేష్ కుమార్ ప్రభుత్వంపై పోరాటం చేయడానికే సిద్దమయ్యారు. జరుగుతున్న పరిణామాలను చూస్తుంటే చివరకు నిమ్మగడ్డ రమేష్ కుమార్ పావుగా మారతారనడంలో ఎటువంటి సందేహం లేదు.

**మరో 3 నెలలు పదవీ కాలం...**

జగన్ సర్కార్ కి ఎందరో శత్రువులు. మరెందరో ప్రత్యర్థులు. చంద్రబాబు ఏలుబడిలో ఒక్క జగనే గొంతెత్తి వాదించేవారు. బీజేపీ, జనసేన మిత్రులుగా ఉండేవారు. కాంగ్రెస్, వామపక్షాల సౌండ్ కూడా నాడు పెద్దగా వినిపించేది కాదు. అదే జగన్ ముఖ్యమంత్రి అనేసరికి మొత్తానికి మొత్తం విపక్షం ఏకమైపోయింది. ఇక వ్యవస్థలతో కూడా జగన్ సర్కార్ నిత్య పోరాటం చేయడం విధి విచిత్రమే. ఏపీలో ఎన్నడూ లేని విధంగా నిమ్మగడ్డ రమేష్ కుమార్ కి ప్రభుత్వానికి మధ్య అతి పెద్ద సమరమే సాగుతోంది. రెండు రాజ్యాంగబద్ధమైన సంస్థల మధ్యన ఉండాల్సింది సహకారం, అహంకారం కానే కాదు. మన రాజ్యాంగ నిర్మాతలు చెప్పింది ఇదే. కానీ ఏపీలో మాత్రం సీన్ వేరుగా ఉంది. అన్నీ తానే అంతా తానే అన్నట్లుగా ఎన్నికల సంఘం వ్యవహరిస్తోంది. ఎన్నికలు ఎపుడు పెట్టాలి. వాయిదా వేయాలి అన్నది పూర్తిగా తన ఇష్టం అన్నట్లుగా నిమ్మగడ్డ రమేష్ కుమార్ వ్యవహరిస్తున్నారని అని వైసీపీ నేతలు గుస్సా అవుతున్నారు. ఈ నేపధ్యంలో వైసీపీకి మంట పుట్టించే మరో వార్త ఇపుడు ప్రచారంలో ఉంది. అదెంతవరకూ నిజమో కానీ జరిగితే మాత్రం వైసీపీకి నిమ్మగడ్డ రమేష్ కుమార్ చుక్కలు చూపించడం ఖాయమని అంటున్నారు. నిమ్మగడ్డ రమేష్ కుమార్ పదవీ కాలం ఎంతవరకూ అంటే అంతా చెప్పే మాట ఈ ఏడాది మార్చి 31తో సరి అని. కానీ ఇపుడు మరింతకాలం తన పదవీకాలాన్ని పొడిగించుకోవడానికి నిమ్మగడ్డ రమేష్ కుమార్ ప్రయత్నాలు చేస్తున్నారు అన్న ప్రచారం వైసీపీ శిబిరాన్ని కలవరపెడుతోంది. దానికి గల కారణాలు. ఆధారాలతో సహా ఆయన మరో తడవ కోర్టు మెట్లు ఎక్కుతారని కూడా అంటున్నారు. అదేంటి అంటే గత ఏడాది నిమ్మగడ్డ రమేష్ కుమార్ ను అకారణంగా దించేసి చెన్నైకి చెందిన కనగరాజ్ ని రాత్రికి రాత్రి వైసీపీ సర్కార్ ఎస్ ఈసీ కుర్చీలో కూర్చోబెట్టింది. దాని మీద నిమ్మగడ్డ ఎంతో పోరాటం చేస్తే తప్ప తిరిగి కుర్చీ దక్కలేదు. ఆ విధంగా ఆయనకు మూడు నెలల పదవీ కాలం నష్టం జరిగింది అని లెక్క తేల్చుతున్నారు. ఇక నిమ్మగడ్డ రమేష్ కుమార్ పంతం చూస్తే ఏపీలో పంచాయతీ ఎన్నికలతో మొదలుపెట్టి ఎంపీటీసీ, జెడ్పీటీసీ, మునిసిపాలిటీల ఎన్నికలను కూడా నిర్వహించి కానీ రిటైర్ కాను అని చెబుతున్నారులా ఉందంటున్నారు. అందుకోసం ఆయన మరో మూడు నెలల గడువుని కోర్టు నుంచి కోరి మరీ తెచ్చుకుంటారని అంటున్నారు. గత ప్రభుత్వం చేసిన నిర్వాకం మూలంగా తన పదవిలో మూడు నెలల విలువైన టైమ్ కోత పడింది కాబట్టి దానికి బదులుగా తనను మరో మూడు నెలలు కొనసాగించాలని నిమ్మగడ్డ రమేష్ కుమార్ కనుక కోర్టుకు వెళ్తే తీర్పు ఎలా వస్తుందో మరి. ఆయనకు అనుకూలంగా వస్తే మాత్రం అనుకున్నట్లుగా అన్ని స్థానిక ఎన్నికలు నిర్వహించడం ఖాయమే. ఇది వైసీపీకి భారీ షాకే మరి.

# ఆసక్తికరంగా జమ్మలమడుగు పంచాయితీ

**కడప, జనవరి 12, (ప్రజాపాలన) :** జమ్మలమడుగు వైసీపీ పంచాయితీ ఆసక్తికర మలుపు తిరుగుతుంది. కడప జిల్లా జమ్మలమడుగులో ఒకప్పుడు రామసుబ్బారెడ్డి, ఆదినారాయణరెడ్డిల మధ్య ఉద్రిక్త రాజకీయాలు నడిచేవి. ఇద్దరూ మాజీ మంత్రులే. మారిన రాజకీయ పరిణామాలతో ఎవరి దారి వారు చూసుకున్నారు. ఇప్పుడు జమ్మలమడుగు పంచాయితీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, మాజీ మంత్రి రామసుబ్బారెడ్డి మధ్య నడుస్తున్నాయి. వీరిద్దరి మధ్య మరో గ్రూప్ ఎంటరవ్వడం అప్పట్లో జరిగింది. ఈ ట్రయాంగిల్ ఆధిపత్యపోరు ఇప్పుడు కొత్త టర్న్ తీసుకుందట. జమ్మలమడుగు వైసీపీ ట్రయాంగిల్ ఆధిపత్యపోరుపై గతంలో పార్టీ పెద్దల దగ్గర పలు పంచాయితీలు జరిగాయి. కానీ ఎప్పటికప్పుడు సమస్యలు సమసినట్టు కనిపించినా అవి తాజాగానే ఉంటున్నాయి. ఇప్పుడు ఇంకో మలుపు తీసుకోవడం మరింత ఆసక్తిగా మారింది. ఎమ్మెల్యే వైరి వర్గం కొత్త నేతతో జత కలిసిందా అన్న చర్చ నడుస్తుంది. మొన్నటి ఎన్నికల్లో సీనియర్లను కాదని.. సుధీర్‌రెడ్డికి టికెట్ ఇవ్వడంతో స్థానిక వైసీపీ నేతలంతా ఆయన గెలపుకోసం కలిసి పనిచేశారు. మొదట్లో కొంచెం అటుఇటుగా ఉన్నా తర్వాత అంతా సర్దుకున్నారు. సీన్ కట్ చేస్తే.. అసలు కథ ప్రారంభం కావడానికి ఎంతో టైమ్ పట్టలేదు. కష్టపడిన పనిచేసిన వారికి గుర్తింపు ఇవ్వడం లేదని ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిపై గుర్రుగా ఉంది పార్టీలోని ఓ వర్గం. ఇలాంటి వారంతా కలిసి పార్టీలో కొత్త గ్రూప్ పెట్టుకున్నారు. నియోజకవర్గంలోని ప్రతి మండలంలోనూ ఒక వర్గం తయారైంది. ఆ మధ్య ఎమ్మెల్యే సమీప బంధువొకరు వ్యతిరేక వర్గాన్ని చేరదీయడంతో.. అది తెలిసిన సుధీర్‌రెడ్డి పోలీసుల సాయంతో వారిని నిర్బంధించారు. దీంతో మరింతగా బుసలు కొడుతోంది స్వపక్షంలోని వైరివర్గం. మాజీ మంత్రి రామసుబ్బారెడ్డితో ఎమ్మెల్యేకు మొదటి నుంచి పడటం లేదు. వీరి మధ్య సయోధ్యకు పార్టీ పెద్దలు పలుమార్లు ప్రయత్నించినా సక్సెస్ కాలేదు. ఇంతలో ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకున్నాయి. ఇటీవల ఓ వివాహ వేడుకలో రామసుబ్బారెడ్డి చెంతకు చేరింది ఎమ్మెల్యే వ్యతిరేకవర్గం. ఈ కలయి కను చూసినవాళ్లకు ఆశ్చర్యమేస్తే.. జమ్మలమడుగు వైసీపీ రాజకీయం మరో మలుపు తిరుగుతుందా అన్న ఊహాగానాలు నడిచాయి. రామసుబ్బారెడ్డిని కలిసిన ఎమ్మెల్యే వ్యతిరేకవర్గం తమ గోడునంతా వెళ్లబోసుకుందట. ఆయన కూడా అంతా విన్న తర్వాత పార్టీ పెద్దల చెవిలో వేశారట. ఇక్కడి బాగానే ఉన్నా.. వ్యతిరేకవర్గాన్ని బుజ్జగించే బాధ్యత మాజీ మంత్రిపైనే పెట్టారట. దీంతో అధిష్ఠానం ఎత్తుగడ ఏంటా అని అంతా చెవులు కొరుక్కుంటున్నారు. రామసుబ్బారెడ్డి ఈ సమస్యను తీరుస్తారా లేక ఇంకో నేత దగ్గరకు ఈ పంచాయితీవెళ్తుందా అన్నది అర్థం కావడం లేదు. ప్రస్తుతం అందరి దృష్టీ రామసుబ్బారెడ్డిపైనే ఉందట. సమస్య ఎలా తీరుస్తారు ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి దగ్గరకు సందేశం ఏదైనా పంపుతారా? అలా వచ్చిన సందేశంపై ఎమ్మెల్యే రియాక్షన్ ఎలా ఉంటుంది వైరి వర్గాలు కలిసి పనిచేసే పరిస్థితులు జమ్మలమడుగులో ఉన్నాయా అన్నది ఆసక్తి రేపుతుంది.

# వెల్లంపల్లికి పదవీగండం



**విజయవాడ, జనవరి 12 (ప్రజాపాలన) :** ఆంధ్రప్రదేశ్ లో జరుగుతున్న రాజకీయాలకు ఒక మంత్రి బలవ్వక తప్పేట్లు లేదు. వరసగా ఆలయాలపై దాడులు జరుగుతుండటం జగన్ ప్రభుత్వానికి చికాకును కల్గిస్తున్నాయి. ఇబ్బడి ముబ్బడిగా ఉన్న ఆలయాలకు భద్రతను సమకూర్చాలంటే తలకు మించిన భారం అవుతుంది. సీసీ కెమెరాల ఏర్పాటు కూడా ఖర్చుతో కూడుకున్నదే. సీసీ కెమెరాలను పెట్టినా వాటిని తొలగించి దుండగులు విధ్వంసానికి పాల్పడే అవకాశముందిన పోలీసులు సయితం అంగీకరిస్తున్నారు. ఇక విపక్షాలకు దేవాదాయ శాఖ మంత్రి వెల్లంపల్లిశ్రీనివాసరావు టార్గెట్ గా మారారు. చిన్నా చితకా ఆలయంలో విధ్వంసాలు కొనసాగుతుండటంతో విపక్షా?లకు అంది వచ్చినట్లయింది. ప్రభుత్వ వైఫల్యంగా విపక్షాలు ఫోకస్ చేస్తున్నాయి. మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ రాజీనామా చేయాలంటూ డిమాండ్ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో వెల్లంపల్లి శ్రీనివాస్ భవితవ్యం ఏంటన్న చర్చ సర్వత్రా జరుగుతుంది. అయితే చంద్రబాబు హయాంలో అయితే ఇప్పటికే మంత్రిపై చర్యలు తీసుకునే వారు. కానీ అక్కడ ఉంది జగన్. వెల్లంపల్లి శ్రీనివాస్ ను తప్పిస్తే ప్రభుత్వం తప్పు చేసినట్లు అవుతుందని ఆయన భావిస్తున్నారు. నిజానికి జరుగుతున్న ఘటనలకు మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ నైతికంగా బాధ్యత వహించాల్సి ఉంటుంది. తన శాఖ పరిధిలో జరుగుతన్న సంఘటనలకు ఆయనే కారణమవుతారు. ప్రత్యక్ష్యంగా ఆయన ప్రమేయం లేకపోయినా జవాబు చెప్పాల్సింది మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ మాత్రమే. దీంతో ఆయనే స్వచ్ఛందంగా పదవి నుంచి వైదొలుగుతారన్న ప్రచారం కూడా ఇప్పుడు ప్రారంభమయింది. వెల్లంపల్లి శ్రీనివాస్ కు మంత్రి పదవి తొలిసారి వచ్చింది. ఆయనకు సామాజికవర్గం కోటాలో మంత్రి పదవి దక్కింది. నిజానికి దేవాదాయశాఖను ఎవరూ కోరుకోరు. పనలేని శాఖగానే దానిని భావిస్తారు. అయితే ఇప్పుడు అదే శాఖ ఏపీలో కీలకంగా మారింది. నిత్యం వార్తల్లో నిలుస్తుంది. పైగా ఆయన అశోక్ గజపతిరాజుపై చేసిన వ్యాఖ్యలు క్షత్రియ సామాజికవర్గంలో ఆగ్రహానికి కారణమయింది. మంత్రిగా బాధ్యతలను చేపట్టిన నాటి నుంచే వివాదాలు తలెత్తుతుండటంతో వెల్లంపల్లి శ్రీనివాస్ సయితం మనస్తాపానికి గురవుతున్నట్లు చెబుతున్నారు. మొత్తానికి వెల్లంపల్లికి పదవీగండం తప్పేట్లు లేదంటున్నారు.

# తూర్పులో ఇక ఆదిరెడ్డి హవానే

**రాజమండ్రి, జనవరి 12, (ప్రజా పాలన) :** తూర్పుగోదావరి జిల్లాలోని ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రమైన రాజమహేంద్రవరం టీడీపీ రాజకీయం ఆసక్తిగా మారుతోంది. ఇక్కడ గత కొన్నేళ్ల నుంచి రాజకీయాలు చేసుకుంటూ వస్తోన్న నేతలకు జూనియర్ నేత చెక్ పెట్టేదిశగా చాపకింద నీరులా పావులు కదుపుతూ దూసుకుపోతున్నారు. గత ఎన్నికల్లో ఏపీలో టీడీపీ చిత్తుగా ఓడినా రాజమహేంద్రవరం సిటీ, రూరల్ రెండు నియోజక వర్గాల్లోనూ టీడీపీ విజయం సాధించింది. సిటీ నుంచి ఆదిరెడ్డి అప్పారావు కోడలు ఆదిరెడ్డి భవానీ విజయం సాధిస్తే, రూరల్ నుంచి సీనియర్ నేత గోరంట్ల బుచ్చయ్య చౌదరి గెలిచారు. ఒకే పార్టీలో ఉన్నా ఈ రెండు వర్గాల నేతల మధ్య ఎప్పుడూ పొసగదు. అధికారంలో ఉనప్పటి నుంచే వారి మధ్య సంబంధాలు ఎడమొఖం.. పెడమొఖంగా ఉన్నాయి. ఇప్పుడు టీడీపీ ప్రతిపక్షంలో ఉన్నా వీరి మధ్య ఏ మాత్రం సఖ్యత లేదు. ఆదిరెడ్డి పార్టీలు మారి తిరిగి టీడీపీలోకి వచ్చారు. గత ఎన్నికల్లో సిటీ నుంచి ఆదిరెడ్డి అప్పారావు తనయుడు వాసు పోటీ చేయాల్సి ఉన్నా.. చంద్రబాబు మహిళా కోటాలో వాసు భార్య భవానీకి సీటు ఇవ్వగా.. ఆమె జగన్ ప్రభంజనంలోనూ ఏకంగా 30 వేల పైచిలుకు ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. ఇటు రూరల్ లో ముక్కోణపు పోటీ కలిసి వచ్చి బుచ్చయ్య గెలిచారు. టీడీపీ అధికారంలో ఉండగా మంత్రి పదవి రాలేదని రుసరుసలాడిన ఆయన్ను చంద్రబాబు ప్రతిపక్షంగా ఉండగా గుర్తిస్తున్నారు. బుచ్చయ్య ప్రస్తుతం రూరల్ ఎమ్మెల్యేగా ఉన్నా.. ఆయన గతంలో సిటీ ఎమ్మెల్యేగా ఐదుసార్లు పని చేయడంతో ఆయనకు రెండు చోట్లా బలమైన అనుచరవర్గం ఉంది. భవానీ ఎప్పుడు అయితే సిటీ ఎమ్మెల్యే అయ్యారో అప్పటి నుంచే ఆదిరెడ్డి వాసు నగరంలో తన వర్గాన్ని స్ట్రాంగ్ చేసుకుంటూ వస్తున్నారు. బుచ్చయ్య వర్గాన్ని పూర్తిగా సైడ్ చేస్తోన్నారు. ఇటు సిటీలో మంచి వర్గం ఉన్న బుచ్చయ్య సైతం తన వర్గాన్ని పక్కన పెడితే తాను ఎక్కడ డౌన్ అవుతానో అని ఆయన కూడా ఆదిరెడ్డి వర్గంతో ఢీ అంటే ఢీ అంటున్నారు. ఇటీవల బుచ్చయ్యను పొలిట్ బ్యూరోలోకి తీసుకున్న సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నేతలు అంతా బుచ్చయ్యను అభినందించారు. పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ కోసం కష్టపడుతూ ఈ వయస్సులో కూడా ఎంతో యాక్టివ్‌గా ఉన్నందుకు ఆయన్ను ఆదర్శంగా తీసుకోవాలని పలువురు నేతలు సూచించారు. అయితే ఆదిరెడ్డి ఫ్యామిలీతో పాటు వీళ్ల వర్గం మాత్రం అటువైపు కన్నెత్తి కూడా చూడలేదట.



బుచ్చయ్య వర్గాన్ని పూర్తిగా సైడ్ చేస్తూ సిటీని గ్రిప్‌లోకి తెచ్చుకుంటోన్న వాసు ఇక్కడ ఉన్న గత రెండు దశాబ్దాలుగా యాక్టివ్‌గా ఉన్న మాజీ ఎంపీ మాగంటి మురళీమోహన్ వర్గాన్ని కూడా పూర్తిగా తన కంట్రోల్ లోకి తెచ్చుకుంటోన్న పరిస్థితి. మురళీ మోహన్ రాజకీయాలకు దూరంగా ఉన్నారు. గత ఎన్నికల్లో ఎంపీగా ఓడిన ఆయన కోడలు రూపాదేవి సైతం యాక్టివ్‌గా లేకపోవడంతో మాగంటి వర్గం సైతం సిటీ నియోజకవర్గంలో తమ భవిష్యత్తు కోసం ఆదిరెడ్డికి దగ్గరవ్వక తప్పని పరిస్థితి. స్థానిక సంస్థల ఎన్నికల్లో టిక్కెట్లు రావాలన్నా.. ఇతర పనులు జరగాలన్నా ఆదిరెడ్డే ఇప్పుడు వాళ్లకు దిక్కు. దీంతో వాళ్లను కూడా ఆదిరెడ్డి ఏదోలా తన వైపునకు తిప్పుకుంటున్నారు. చివరకు ఆదిరెడ్డి దూకుడు మరీ ఎక్కువగా ఉండడంతో బుచ్చయ్య సైతం ఏం చేయాలో తెలియక.. ఇటీవల తన రాజకీయ వారసుడిగా తన సోదరుడి కుమారుడిని తెరమీదకు తీసుకు వస్తోన్న పరిస్థితి. ఏదేమైనా రాజమండ్రి సిటీలో ఆదిరెడ్డి వాసు చకచకా చాపకింద స్కెచ్‌లు వేస్తూ దూసుకుపోతున్నది నిజం.

# జమిలీకి రెడీ అవుతున్న జగన్

**విజయవాడ, జనవరి 12 (ప్రజాపాలన) :** వాళ్లిద్దరే మాట్లాడుకున్నారు. ఎవరు ఏం అడిగారో? ఎవరు ఏం చెప్పారో? వారిద్దరికి తప్ప మూడో వ్యక్తికి తెలియదు. అయితే జగన్ మాత్రం జమిలి ఎన్నికలకు సిద్ధమయ్యారన్న ప్రచారం జరుగుతుంది. జమిలి ఎన్నికలకు మోదీ ప్రభుత్వం సిద్ధమయినట్లే కన్పిస్తుంది. 2022 లో జమిలి ఎన్నికలకు వెళ్లాలని మోదీ భావిస్తున్నారు. దీనికి రాజ్యాంగ సవరణలను చేయాల్సి ఉంది. అందుకు ఇతర పార్టీల నేతలతో సంప్రదింపులు ప్రారంభించారని తెలుస్తోంది. మోదీ ఈ బాధ్యతను అమిత్ షాకు అప్పగించారని చెబుతున్నారు. వ్యవసాయ కొత్త చట్టాలపై ముఖ్యమంత్రుల అభిప్రాయాలను తెలుసుకుంటున్నారని బయట ప్రచారం జరుగుతున్నా లోపల మాత్రం జమిలి ఎన్నికల ప్రస్తావన ఎక్కువగా ఉందని ఢిల్లీ నుంచి వస్తున్న సమాచారం ప్రకారం తెలుస్తోంది. జగన్ కూడా జమిలి ఎన్నికలకు ఓకే చెప్పినట్లు తెలుస్తోంది. ఇటీవల జగన్ ను అమిత్ షాను కలసిన సందర్భంలో తాను జమిలి ఎన్నికలకు సిద్ధంగానే ఉన్నానని చెప్పారటఅసలు జమిలి ఎన్నికలకు వెళితే జగన్ కు ప్రయోజనమా? లేదా? అన్న దానిపై జగన్ ఢిల్లీ టూర్ తర్వాత పెద్దయెత్తున చర్చ జరుగుతుంది. జమిలి ఎన్నికలను ఊహించే జగన్ తొలి నుంచి సంక్షేమంపై దృష్టి పెట్టారంటున్నారు వైసీపీ నేతలు. పేదలకు ఇళ్ల పట్టాల నుంచి రైతు భరోసా, అమ్మవొడి వంటి కార్యక్రమాలను మూడో విడత కూడా ఇచ్చేస్తున్నారు. సంక్షేమంతోనే జమిలి ఎన్నికలకు వెళ్లాలని జగన్ భావిస్తున్నారు. అందుకే రానున్న రెండేళ్లలో ఇటు సంక్షేమంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలపై కూడా దృష్టిపెట్టాలని జగన్ సీనియర్ నేతలకు సూచించారు.



# త్రివిక్రమ్‌తో హ్యాట్రిక్ సినిమా చేయనున్న స్టార్ హీరోయిన్..!!




ప్రస్తుతం టాలీవుడ్ ఇండస్ట్రీలో హీరోయిన్ పూజా హెగ్డే హవా మాములుగా లేదు. వరుస సినిమాలతో బిజీ బిజీగా గడుపుతుంది. 'అరవింద సమేత' గద్దలకొండ గణేష్ మహర్షి లాంటి భారీ విజయాల తర్వాత తన హిట్లను కొనసాగిస్తూ గతేడాది త్రివిక్రమ్ దర్శకత్వంలో తెరకెక్కిన 'అల వైకుంఠపురంలో' సినిమాతో ఇండస్ట్రీ హిట్ అందుకుంది. ప్రస్తుతం అమ్మడి చేతిలో డార్లింగ్ ప్రభాస్ హీరోగా తెరకెక్కుతున్న రాధేశ్యామ్ సినిమా కూడా ఉంది. రాధేశ్యామ్ తో పాటు అఖిల్ హీరోగా నటిస్తున్న 'మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్' మూవీ షూటింగ్ కూడా ఈ భామ కంప్లీట్ చేసుకుందట. ఇవేగాక బాలీవుడ్ స్టార్ హీరో రన్వీర్ సింగ్ సరసన 'సర్కస్' సినిమా షూటింగులో పాల్గొంది అమ్మడు. ఇదివరకే కండలవీరుడు సల్మాన్ ఖాన్‌తో 'కబీ ఈద్ కబీ దీవాలి' సినిమా ఓకే చేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం అయితే పూజాహెగ్డే చేతిలో ఈ నాలుగు క్రేజీ ప్రాజెక్ట్స్ ఒక్కొక్కటిగా రెడీ అవుతున్నాయి. ఇదిలా ఉండగా.. ఈ అమ్మడి హవాను కంటిన్యూ చేస్తూ తాజాగా మరో సినిమా ఓకే చేసినట్లు చెప్పకనే చెప్పేసింది పూజా. అరవింద సమేత తర్వాత ఎన్టీఆర్ త్రివిక్రమ్ కాంబినేషన్ లో తెరకెక్కనున్న మూవీ 'అయినను పోయిరావలే హస్తినకు'. భారీ అంచనాల మధ్య రెడీ కాబోతున్న ఈ సినిమాలో పూజా హెగ్డే హీరోయిన్ గా ఓకే అయిందని తెలుస్తుంది. తాజాగా జరిపిన అల వైకుంఠపురంలో రీయూనియన్ ప్రోగ్రాంలో ఈ అమ్మడు నెక్స్ట్ త్రివిక్రమ్ సినిమా చేయబోతున్నాడు తొందరపడి చెప్పేసింది. ఇంకేముంది త్రివిక్రమ్ నెక్స్ట్ సినిమా ఎన్టీఆర్ తో కాబట్టి వీరి సెకండ్ కాంబినేషన్ ఓకే అయిందని అనుకోవచ్చు. అరవిందసమేత కోసం త్రివిక్రమ్ ఎన్టీఆర్ పూజా జతకట్టారు. మరోసారి ఈ కాంబో సెట్ అవ్వడం ఫ్యాన్స్ కొంచం ఊరట. కానీ త్రివిక్రమ్‌తో పూజాకిది మూడో సినిమా. చూడాలి మరి అమ్మడిని ఈసారి ఎలా చూపిస్తాడో..!!

# జక్కన్నకు మహేష్ ఫ్యాన్స్ రిక్వెస్ట్





టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు జక్కన్న రాజమౌళిల కాంబో మూవీ కోసం అపభిమానులు గత రెండేళ్ల కాలంగా ఎదురు చూస్తున్నారు. బాహుబలి తర్వాత మహేష్‌తో సినిమా చేయాల్సి ఉందని జక్కన్న ఒకానొక సమయంలో చెప్పాడు. కాని కొన్ని కారణాల వల్ల బాహుబలి తర్వాత జక్కన్న 'ఆర్ఆర్ఆర్' సినిమాను పట్టాలెక్కించాడు. ఆ మధ్య ఒక ఇంటర్వ్యూలో ఆర్ఆర్ ఆర్ సినిమా తర్వాత ఖచ్చితంగా మమేష్ బాబుతో సినిమా ఉంటుందని రాజమౌళి అన్నాడు. ఆయన మాటలను బట్టి ఈసారి ఖచ్చితంగా మహేష్ బాబుతోనే సినిమాను తెరకెక్కించే అవకాశాలు ఉన్నాయని మీడియా సర్కిల్స్‌లో టాక్ వినిపిస్తుంది. ఆ కారణంగానే అభిమానులు అంచనాలు భారీగా పెంచేసుకున్నారు. మహేష్ బాబును ఒక విభిన్న రీతిలో రాజమౌళి చూపించాలని అభిమానులు కోరుకుంటున్నారు. ఇటీవల ఒక యాడ్ లో మహేష్ బాబు బాలీవుడ్ హీరోతో కలిసి యాక్షన్ సన్నివేశాల్లో నటించాడు. అవి అంతగా ప్రేక్షకులను ఆకట్టుకోలేక పోయాయి. ఇలాంటి రాజమౌళి దర్శకత్వంలో చేస్తే అద్భుతంగా ఉంటాయి అనేది మహేష్ అభిమానుల అభిప్రాయం. అందుకే మహేష్ బాబును ఒక యాక్షన్ డ్రామా కథలో భారీ యాక్షన్ సన్నివేశాల్లో నటింపజేయాలని అభిమానులు రాజమౌళిని కోరుతున్నారు. ఆర్ఆర్ ఆర్ సినిమా పూర్తి అయ్యే వరకు మహేష్ బాబుతో ఎలాంటి సినిమా ను చేయాలనే ఆలోచన కూడా జక్కన్న చేయకపోవచ్చు. అయినా కూడా అభిమానులు మాత్రం ఆయ నకు రిక్వెస్ట్ లు పెడుతూనే ఉన్నారు.

# 'క్రాక్' సినిమాని ఏఎంబి సినిమాస్‌లో చూసిన యూత్ స్టార్..!




మాస్ మహారాజ్ రవితేజ – దర్శకుడు గోపీచంద్ కాంబినేషన్ లో వచ్చిన హ్యాట్రిక్ మూవీ "క్రాక్" సూపర్ హిట్ టాక్‌తో నడుస్తోంది. కోవిడ్ నేపథ్యంలో చాలా గ్యాప్ తర్వాత థియేటర్స్ లోకి వచ్చిన ఈ మాస్ మూవీకి ఆడియన్స్ నుంచి మంచి స్పందన వస్తోంది. వరుస ఫ్లోప్ లతో డీలా పడిన రవితేజకు 'క్రాక్' క్రాకిఫైడ్ హిట్ దక్కిందని అంటున్నారు. అయితే 'క్రాక్' సిని మా కోసం సినీ ఇండస్ట్రీ ప్రముఖులందరూ సపోర్ట్ చేశారు. థియేటర్స్ కి వచ్చి ఈ సినిమాని చూడమని చెబుతూ పోస్టులు పెడుతూ తమ వంతు బాధ్యత నిర్వర్తించారు. ఈ క్రమంలో సోమవారం రాత్రి యూత్ స్టార్ నితిన్ 'క్రాక్' సినిమా చూసినట్లు పేర్కొన్నాడు. ఫైనల్లీ హిట్టింగ్ ది సిల్వర్ స్క్రీన్ అంటూ ట్వీట్ చేసిన నితిన్.. 'క్రాక్' సినిమాని గచ్చిబౌలి సమీపంలోని ఏఎంబీ సినిమాస్ లో చూసినట్లు వెల్లడించాడు. మేజర్ మిస్సింగ్ అంటూ హ్యాష్ ట్యాగ్ పెట్టి రెండు ఫోటోలను షేర్ చేశాడు. అందులో ఒకదాంట్లో నితిన్ వెండితెరను చూస్తూ గాల్లో చేతులు చూపిస్తూ ఉన్నాడు. మరో ఫొటోలో బ్లూ జీన్స్ బ్లాక్ టీ షర్ట్ లో ఉన్న నితిన్.. మాస్క్ ధరించి సినిమా ఎంజాయ్ చేస్తున్నట్లు కనిపిస్తోంది. ఇదిలా ఉండగా నితిన్ నటిస్తున్న తాజా చిత్రం 'రంగ్ దే' ని మార్చి 26న విడుదల చేయనున్నారు. వెంకీ అట్లూరి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో నితిన్ సరసన మహానటి కీర్తి సురేష్ నటిస్తోంది.

# రీయూనియన్ పార్టీలో అల.. టీమ్ ఫుల్ చిలౌట్!

2020 సంక్రాంతి కానుకగా రిలీజైన అల వైకుంఠపురములో సెన్సేషనల్ హిట్ సాధించిన సంగతి తెలిసిందే. పరిశ్రమలో నాన్ బాహుబలి రికార్డుల్ని తిరగరాసిన చిత్రంగా రికార్డులకెక్కడమే గాక.. అల్లు అర్జున్ కెరీర్ బెస్ట్ సినిమాగా నిలిచింది. ఈ సినిమా త్రివిక్రమ్ కి .. పూజా హెగ్డే.. నివేథ థామస్ వంటి వారికి పెద్ద బ్రేకింగ్ పాయింట్. వీటన్నిటినీ మించి ఎస్.ఎస్. థమన్‌ని మ్యూజిక్ డైరెక్టర్ గా మరో పది మెట్లు ఎక్కించిన గ్రేట్ మూవీగా రికార్డులకెక్కింది. అల.. మ్యూజికల్ బ్లాక్ బస్టర్ గా నిలిచింది. పాటలు ప్రపంచవ్యాప్తంగా ట్రెండ్ అయ్యాయి. మిలియన్ల వీక్షణలను సాధించాయి. 2020 అల .. టీమ్ కి మరపురని సంవత్సరం. అందుకే మొదటి వార్షికోత్సవ వేడుకను చిత్రబృందం ఘనంగా నిర్వహించింది. సోమవారం రాత్రి హైదరా బాద్ లో రీయూనైట్ పార్టీ జరిగింది. నాయకానాయికలతో పాటు.. హాస్యనటుడు సునీల్– నవదీప్– సుశాంత్– సముదిరకని తదితరు లు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. నిర్మాతలు అల్లు అరవింద్.. ఎస్ రాధా కృష్ణ ఈ పార్టీలో కనిపించారు. థమన్ ఈ వేదిక వద్ద లైవ్ కాన్సెర్ట్‌ని నిర్వహించగా అహూతులు పార్టీని గ్రాండ్‌గా సెలబ్రేట్ చేసుకున్నారు. ఈ పార్టీకి సంబం ధించిన ఫోటోలు అంతర్జాలంలో వైరల్ అవుతున్నాయి.



# ట్రోలింగ్.. నయన్ బాటలో మరో స్టార్ హీరోయిన్?



సినిమా సక్సెస్ కి స్టార్ల ప్రమోషన్ చాలా కీలకం. రిలీజ్ ముందు హైప్ పెంచి జనాల్ని థియేటర్లకు రప్పించేందుకు ఇది ఉపకరిస్తుంది. కానీ కొందరు పొరుగు భాషల హీరోయిన్లు టాలీవుడ్ లో నటిస్తున్నా ప్రచారానికి మాత్రం దూరంగా ఉంటున్నారు. దీనిపై ఇప్పటికే దర్శకనిర్మాతలు సీరియస్ గా ఉన్న సంగతి తెలిసినదే. కోట్లాది రూపాయల పారితోషికాలు వసూలు చేస్తూ కనీసం ప్రచారానికి సహకరించకపోవడంపై గుర్రుగా ఉన్నారు. అయితే నయనతార లాంటి స్టార్ హీరోయిన్ .. తాను ఒప్పందంలోనే ప్రచారానికి రానని నిర్మొహమాటంగా చెప్పేస్తుంటారు. అలా అయితేనే సంతకాలు చేస్తారు. అయితే అందరూ నయనతారలే అవ్వాలని రూలేం లేదు. ఇతర నాయికలు అలా భేషజాలకు వెళితే కష్టమే. కోట్లాది రూపాయల బడ్జెట్లు పెట్టే నిర్మాతలకు ప్రమోషన్ సరిగా లేక ఫెయిలైతే దాని ప్రభావం పరిశ్రమపైనా తీవ్రంగా పడుతుంది. తాజాగా సంక్రాంతి కానుకగా రిలీజైన క్రాక్ ప్రమోషన్ విషయంలో శ్రుతిహాసన్ కనిపించకపోవడం గుసగుసలకు కారణమైంది. భారీ పారితోషికం అందుకునే శ్రుతి ఎందుకని ప్రచారానికి రాలేదు. కథానాయకుడు రవితేజ ఇతర టీమ్ ప్రచారానికి సహకరిస్తుంటే.. తనకు ఎందుకీ భేషజం? అంటూ ప్రశ్నిస్తున్నా రు. క్రాక్ ప్రీ–రిలీజ్ ఈవెంట్‌లో కనిపించలేదు. కనీసం వీడియో ఇంటర్వ్యూలు అయినా ఇవ్వకపోవడం చర్చకు వచ్చింది. దీంతో శ్రుతి కూడా నయన్‌ని అనుసరిస్తోందా? అన్న సందేహాలకు ఆస్కారం ఏర్పడింది. ప్రమో షన్లకు హాజరుకాకూడదని ఎంచుకోవడం ఒప్పం దంలో భాగం కావచ్చు. లేకపోతే వారికి ముందస్తు కట్టుబాట్లు ఉండవచ్చు. కానీ ఇలా కీలక సమయంలో లైట్ తీస్కోవడమే అర్థం కాని వ్యవహారం. మరీ అంత కఠినంగా ఉండడం సరైనదేనా? అన్న ప్రశ్న శ్రుతి ముందు ఉంది. క్రాక్ లో శ్రుతి పాత్ర పరిధి చిన్నదే కావొచ్చు. అయితే ద్వితీయార్థం తో పోలిస్తే ప్రథమార్థంలో తన పాత్ర పరిధి పెద్దదే. హీరోతో వందశాతం రొమాన్స్ కి ఆస్కారం ఉన్న పాత్రలు అయితేనే ప్రచారం చేయాలన్న రూలేం లేదు. క్రాక్ కి మంచి టాక్ వచ్చిన నేపథ్యంలో నాయికతోనూ ప్రమోషన్ చాలా కీలకం. కానీ శ్రుతి దానికి దూరంగా ఉండడం చర్చనీయాంశమైంది. ఒకవేళ పవర్ స్టార్ పవన్ కల్యాణ్ సినిమాకి కూడా ఇలానే శ్రుతి ఒప్పందం చేసుకుందా? వకీల్ సాబ్ ప్రచారానికి కూడా రానని ముందే చెప్పేసిందా? ఈ సమ్మర్ లో రిలీజ్ కి వస్తున్న వకీల్ సాబ్ ప్రచారానికి శ్రుతి వస్తుందా? రాదా? అన్నది చర్చకు వచ్చింది.

# అఖిల్ వర్సెస్ సూరి.. అసలేం జరుగుతోంది?





నటవారసులతో పని చేయడం అంటేనే బిగ్ ఛాలెంజ్. ష్యూర్ షాట్ గా హిట్ ఇవ్వాలన్న కండీషన్ ఉంటుంది. దానికి తగ్గట్టు స్క్రిప్టు పని మొదలు ప్రతిదీ చాలా అలెర్ట్ గా ఉండాలి. ముఖ్యంగా కథా చర్చల కోసమే చాలా ఎక్కువ సమయం కేటాయించి ఆరంభమే ఎలాంటి సమస్యా లేకుండా జాగ్రత్తపడాలి. బౌండ్ స్క్రిప్ట్ వంద శాతం ది బెస్ట్ గా కుదిరింది అన్నప్పుడే చిత్రీకరణకు వెళ్లాల్సి ఉంటుంది. సరిగ్గా ఇలాంటి సన్నివేశమే అఖిల్ – సురేందర్ రెడ్డి మూవీ ప్రారంభానికి అడ్డంకిగా మారిందన్న గుసగుసలు ఫిలింనగర్‌లో వినిపిస్తున్నాయి. సురేందర్ రెడ్డి స్క్రిప్టు దశలోనే 200 శాతం పక్కాగా ఉండాలని పని చేస్తున్నారట. ఇప్పటికే పలుమార్లు స్క్రిప్టుకు తుది మెరుగులు దిద్దారు. వక్కంతం వంశీ(కథ ఆయనదే)తో కలిసి స్క్రిప్టులో అవసరం మేర మార్పులు చేర్పులు చేశారు. ఇందులో అఖిల్ బాడీ లాంగ్వేజ్ కి తగ్గట్టు రొమాన్స్.. యాక్షన్.. ఉండాలని దానికోసం ప్రత్యేకించి గ్రౌండ్ వర్క్ చేశారట. ఇక రేసుగుర్రం రేంజులో మాస్ ఎలిమెంట్స్ కామెడీని వర్కవుట్ చేసేందుకు చాలానే సన్నివేశాల్ని రెడీ చేశారట. ఓవరాల్ గా స్క్రిప్టు ఫైనల్ డ్రాఫ్ట్ రెడీ అవుతోంది. ఈలోగానే బొమ్మరిల్లు భాస్కర్ తో మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్ చిత్రీకరణ పూర్తవుతోంది. ఈ నెలాఖరు నాటికి ఈ మూవీ చిత్రీకరణను ముగించి అఖిల్ ఫ్రీ అవుతాడట. తదుపరి పూర్తిగా సురేందర్ రెడ్డి తో జాయిన్ అవుతాడు. మొత్తంగా స్క్రిప్టులో తుదిమెరుగులకు ఎక్కువ సమయం కేటాయించడం వల్లనే అఖిల్–సూరి షూటింగ్ ఆలస్యం అవుతోందట. మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్ చిత్రాన్ని వేసవిలో రిలీజ్ చేయనున్నారు.

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed at Unyted Publications from H.no.# 5+-61-3,Rajendra Nagar,Seethampeta,Visakhapatnam-16,Published at H.No. 5+-61-3,Rajendra Nagar,Seetham peta, Visakha patnam-16, Andhrapradesh,India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com